


https://www.sreechakranews.com

# శ్రీచక్ర



సంపుటి 11 | సంచిక 88 | కర్నూలు | శనివారం 09-05-2026

SREECHAKRA TELUGU DAILY

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi


## గవర్నెన్స్‌లో స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ ముఖ్యం

ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పుకోవడం సరికాదు
సిఎస్ నుంచి మండలస్థాయి వరకు ఫైళ్ల క్లియరెన్స్ వేగం పెంచాలి
ఆన్‌లైన్ ఫైలింగ్ అన్నది పూర్తిగా అందుబాటులోకి రావాలి
మాన్యువల్ ఫైలింగ్ విధానం తుడిచిపెట్టుకు పోవాలి
టెక్నాలజీతో పోటీపడి ముందుకు సాగాలి
రెండోరోజు కలెక్టర్ల సదస్సులో సిఎం చంద్రబాబు కీలక సూచనలు



అమరావతి,మే8(శ్రీచక్ర) : స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్‌లో ఫైళ్ల క్లియరెన్స్ అనేది అతి ముఖ్యమైన అంశమని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. సీఎస్, సెక్రటరీలు, హెచ్‌వోడీలు మొదలుకొని.. మండల స్థాయి వరకు ఫైళ్ల క్లియరెన్సులో వేగం పెంచాలని ఆదేశించారు. రు. ప్రజలకు త్వరితగతిన సేవలు అందిస్తూ.. ఆన్‌లైన్ సేవలను పూర్తిగా అందుబాటులోకి తెస్తే ప్రజల సమయం వృధా కాదని తెలిపారు. టెక్నాలజీ ఇంటిగ్రేషన్ జరిగితే పాలన సులభతరం అవుతుందని సూచించారు. వాట్సాప్ గవర్నెన్సు మనమిత్ర ద్వారా పౌరసేవలపై ప్రజలకు శిక్షణ ఇస్తున్నామని సీఎం తెలిపారు. మాన్యువల్ ఫైళ్లనేవి దాదాపు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రెండో రోజు కలెక్టర్ల సదస్సులో ఫైళ్లక్లియరెన్స్, అవేర్, డేటా లేక్ అంశాలపై సీఎం సమీక్షించారు. ఫైళ్లను త్వరగా క్లియర్ చేస్తే ప్రభుత్వ సేవలు మరింత త్వరగా అందుతాయని సీఎం అన్నారు. పాలనకు టెక్నాలజీ అనుసంధానించడంతోపాటు... హ్యూమన్ టచ్ కూడా ముఖ్యమని వ్యాఖ్యానించారు. 24 గంటల్లోపు ఈ-ఫైల్స్ డిస్పోజ్ చేసేలా మంత్రులు, అధికారులు శ్రద్ధ పెట్టాలని తెలిపారు. ఫైళ్ల క్లియరెన్స్ విషయంలో అందరి పనితీరును ఎప్పటికప్పుడు నమోదు చేస్తూనే ఉన్నామని వెల్లడించారు. జిల్లాల్లో ఇ-ఆఫీస్ ద్వారా లేని ఫైల్స్ ఎన్ని ఉన్నాయో గుర్తించాలని సూచించారు. జిల్లా స్థాయిలో హెచ్‌ఓడీలు తప్పనిసరిగా ఈ-ఫైల్స్ మాత్రమే జనరేట్ చేయాలని ఆదేశించారు. ప్రజలకు సేవలందించే విషయంలో, మరింత మెరుగైన పాలనకు కలెక్టర్లు వినూత్నంగా ఆలోచించాలన్నారు. క్లియరెన్స్ రోజుల వ్యవధి నుంచి గంటల వ్యవధిలోకి రావడంపై సీఎం సంతృప్తి వ్యక్తం చేశారు. క్లియరెన్స్‌లో వేగంగా ఉన్న మంత్రులు, కలెక్టర్లు, ఎస్పీలు, సెక్రటరీలను సీఎం అభినందించారు. ఫైళ్ల వచ్చినా సరాసరి 10 గంటల వ్యవధిలో డిస్పోజ్ చేసిన సీఎస్ సాయి ప్రసాద్‌కు సీఎం అభినందనలు తెలిపారు. అవేర్ సహా వాట్సాప్ గవర్నెన్సు వినియోగంపై కలెక్టర్లకు సీఎం సూచనలు చేశారు. ప్రభుత్వ నిబంధనలు, ప్రోసీజర్స్ సులభతరం కావాలన్నారు. కార్యాలయాల చుట్టూ తిరుగుతూ ఉంటే ఎంత టైమ్ వృధా అవుతుందో ఆలోచించాలని అన్నారు. ఇప్పటికే 29 లక్షల మందికి ట్రైనింగ్ ఇచ్చామని.. 90 శాతం ప్రభుత్వ సేవలు వాట్సాప్‌లో అందుబాటులో ఉన్నాయని ముఖ్యమంత్రి వెల్లడించారు. డిసెంబర్ నాటికి అన్ని సేవలను వాట్సాప్‌లో అందించేలా చూడాలని ఆదేశించారు. మాన్యువల్ టచ్ పాయింట్ల వద్దకు వచ్చే ప్రజలకు వాట్సాప్ వినియోగాన్ని వివరించాలన్నారు. స్మార్ట్ ఫోన్లు లేని కుటుంబాలు 34 శాతంగా ఉన్నాయన్నారు. ఆన్‌లైన్ సేవల ద్వారా అవినీతితో పాటు దుర్వినియోగం కూడా తగ్గుతుందని చెప్పుకొచ్చారు. అవేర్ 2.0 నుంచి వచ్చే సమాచారాన్ని ఇంటిగ్రేట్ చేసుకుంటూ నిర్ణయాలు తీసుకోవాలని కలెక్టర్లకు సీఎం సూచించారు. పిడుగుల హెచ్చరికలను జారీ చేయటంలో ఇంకా పర్ఫెక్షన్ రావాలన్నారు. తుఫాన్ల హెచ్చరికల సమయంలో నేరుగా మొబైళ్లకే మెసేజ్‌లు పంపించాలని తెలిపారు. తుఫాన్ల హెచ్చరికలను స్వర్ణ గ్రామ, వార్డుల ద్వారా కూడా పంపించాలని అన్నారు. సీవీడ్ సాగుపై తీరప్రాంత జిల్లాల కలెక్టర్లు దృష్టి సారించాలని సూచించారు. అర్బన్ డెవలప్మెంట్ అథారిటీల్లో అక్రమ కట్టడాలపై దృష్టి సారించాలన్నారు. మున్సిపాలిటీలు, సెమీ అర్బన్ ప్రాంతాల్లో ఎలాంటి అక్రమ నిర్మాణాలు లేకుండా చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచనలు చేశారు. అవేర్ సహా వాట్సాప్ గవర్నెన్సు వినియోగంపై కలెక్టర్లకు సీఎం సూచనలు చేశారు. ప్రభుత్వ నిబంధనలు, ప్రోసీజర్స్ సులబతరం కావాలన్నారు. ఆన్‌లైన్ సేవలను పూర్తిగా అందుబాటులోకి తెస్తే ప్రజల సమయం వృధా కాదని తెలిపారు. టెక్నాలజీ ఇంటిగ్రేషన్ జరిగితే పాలన సులభతరం అవుతుందని సూచించారు. మాన్యువల్ టచ్ పాయింట్ల వద్దకు వచ్చే ప్రజలకు వాట్సాప్ వినియోగాన్ని వివరించాలన్నారు. స్మార్ట్ ఫోన్లు లేని కుటుంబాలు 34 శాతంగా ఉన్నాయన్నారు. చెప్పుకొచ్చారు. అవేర్ 2.0 నుంచి వచ్చే సమాచారాన్ని ఇంటిగ్రేట్ చేసుకుంటూ నిర్ణయాలు తీసుకోవాలని కలెక్టర్లకు సీఎం సూచించారు.

## ఉన్నత విద్యకు వెళ్లే వారికి అండ

పావలా వడ్డీకే రుణాలు అందించేలా చర్యలు
కెలక్టర్ల సమావేశంలో సిఎం చంద్రబాబు ఆదేశాలు




అమరావతి,మే8(శ్రీచక్ర) :దేశ విదేశాల్లో ఉన్నత విద్యాభ్యాసానికి వెళ్లే విద్యార్థులకు పావలా వడ్డీకే విద్య రుణాలు అందించాలని జిల్లా కలెక్టర్లను సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. విద్యార్థుల ఉన్నత విద్యను ప్రోత్సహించడమే లక్ష్యమని అన్నారు. చాలామంది రుణాలు అందక చదువుకలేక పోతున్నారని, అలాంటి వారికి అండగా నిలవాల్సి ఉందన్నారు. శుక్రవారం రాజధాని అమరావతిలో జిల్లా కలెక్టర్ల సమావేశంలో ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై సీఎం చంద్రబాబు కీలక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్ సిక్స్ పథకాలతోపాటు తల్లికి వందనం, సంక్షేమంపై అధికారులకు సీఎం చంద్రబాబు సూచనలు చేశారు. అలాగే పథకాల అమలు, లబ్దిదారుల ఇంటిగ్రేషన్‌పై వారికి సీఎం దిశానిర్దేశర చేశారు. అన్నదాత సుఖీభవ, దీపం 2.0, స్త్రీ శక్తి, దివ్యాంగశక్తి పథకాలపై చర్చించారు. దీపం-2.0 పథకం కింద 1.08 కోట్ల మంది లబ్దిదారులు ఉన్నారని తెలిపారు. దీపం-2.0 పథకానికి ఇప్పటి వరకు రూ.3,504 కోట్లు ఖర్చు చేసినట్లు వివరించారు. స్త్రీ శక్తి కోసం ఏడాదికి రూ.1,940 కోట్ల ఖర్చు అవుతుందని చెప్పారు. తల్లికి వందనం కింద 67 లక్షల మందికి రూ.10 వేల కోట్లు ఖర్చు చేస్తున్నట్లు వివరించారు. ఏజెన్సీల్లో కాఫీ, పసుపు, కుంకుమపువ్వు సాగుకు ప్రోత్సాహం ఇస్తున్నట్లు ప్రకటించారు. అరకు కాఫీకి గ్లోబల్ బ్రాండ్ తెచ్చేందుకు కృషి చేస్తున్నట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. జిల్లా కలెక్టర్ల సమావేశం గురువారం రాజధాని అమరావతిలో ప్రారంభమైంది. రెండు రోజుల పాటు జరిగే ఈ సమావేశం సాయంత్రం ముగిసింది.

## రాయలసీమ కాదు...రాయల్ సీమ

రాయల్ ఎన్‌ఫీల్డ్ రాకపై ఎక్స్‌లో బాబు పోస్ట్

అమరావతి,మే8(శ్రీచక్ర) : ఏపీకి ప్రపంచ ప్రఖ్యాత ఐకానిక్ మోటార్ సైకిల్ బ్రాండ్ 'రాయల్ ఎన్‌ఫీల్డ్' రాబోతోంది. తిరుపతిలో రూ.2,500 కోట్లతో మోటర్ సైకిల్ తయారీ పరిశ్రమను రాయల్ ఎన్‌ఫీల్డ్ సంస్థ ఏర్పాటు చేయనుంది.





ఏపీకి రాయల్ ఎన్‌ఫీల్డ్ రాకపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. 'రాయలసీమ ఇప్పుడు రాయల్‌సీమ' అనే టైటిల్‌తో రాయల్ ఎన్‌ఫీల్డ్ బైక్ ఉన్న ఫొటోను సీఎం చంద్రబాబు షేర్ చేశారు. ఈ ఫొటోకి 'రాయలసీమకు దూసుకువస్తున్న రాయల్ ఎన్‌ఫీల్డ్' అంటూ క్యాప్షన్ పెట్టారు. రెండు రోజుల క్రితం సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన 17వ రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు(ఎస్ఐపీబీ).. రాయల్ ఎన్‌ఫీల్డ్ తయారీ పరిశ్రమకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఈ ప్రాజెక్ట్ కోసం సత్యవేడు పరిధిలోని వన్నెలూరు, రాళ్లకుప్పం గ్రామాల్లో సుమారు 267 ఎకరాల భూమిని ప్రభుత్వం కేటాయించింది. ఈ పరిశ్రమ ద్వారా సుమారు 5,000 మంది యువతకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. గురువారం జరిగిన కలెక్టర్ల సమావేశంలోనూ ఏపీకి రాయల్ ఎన్‌ఫీల్డ్ సంస్థ రావడంపై సీఎం చంద్రబాబు సంతోషం వ్యక్తం చేశారు. కాలేజీ రోజుల్లో బు÷-లలెట్ బండి నడిపిన సంగతులను సీఎం గుర్తుచేసుకున్నారు.

## ఎస్సీలతో పాటు బుడగజంగాలకు సంక్షేమ పథకాలు

వారందరికి గృహ వసతి కల్పించాల్సిందే
ఆగస్టు 15లోగా 2.50 లక్షల ఇళ్లకు సామూహిక గృహ ప్రవేశాలు
2027 డిసెంబర్ నాటికి మరో 10 లక్షల ఇళ్ల నిర్మాణం లక్ష్యం
కలెక్టర్ల సదస్సులో సిఎం చంద్రబాబు దిశానిర్దేశం

అమరావతి,మే8(శ్రీచక్ర) ఎస్సీలకు కలిగే ప్రతి లబ్దిని బుడగ జంగాలకు వర్తింప చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. ఆగస్టు 15లోగా 2.50 లక్షల ఇళ్లకు సామూహిక గృహ ప్రవేశాలు జరగాలని సీఎం ఆదేశించారు. డిసెంబర్ నాటికల్లా మరో 2.38 లక్షల ఇళ్లకు గృహ ప్రవేశాలు జరగాలన్నారు. 2027 డిసెంబర్ నాటికి మరో 10 లక్షల ఇళ్ల నిర్మాణం లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన రెండో రోజు కలెక్టర్ల సమావేశంలో వివిధ సంక్షేమ శాఖలు, సమ్మర్ యాక్షన్ ప్లాన్, హౌసింగ్ వంటి అంశాలపై సీఎం సమీక్ష నిర్వహించారు. ఇళ్ల నిర్మాణాలు, ఇళ్ల పట్టాల పంపిణీ, క్రమబద్ధీకరణ వంటి అంశాలపై కలెక్టర్ల సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. 2 లక్షల మందికి ఇంటి జాగాలు అవసరం అవుతాయని అంచనా వేసినట్లు సీఎం తెలిపారు. 3 సెంట్లు గ్రామాలు, 2 సెంట్లు అర్బన్ ప్రాంతాల్లో ఇళ్ల స్థలాలు ఇవ్వాల్సి ఉందన్నారు. లబ్దిదారులు అంగీకరిస్తే.. ప్రస్తుతం ఉన్న వారికి అదే లే అవుట్లల్లో ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సూచించారు. ఇబ్బందులు లేని చోట భూసేకరణ, సమీకరణతో ఇళ్ల స్థలాలు ఇవ్వాలన్నారు. ప్రభుత్వ భూములు, కొండ ప్రాంతాల్లో నిర్మించుకున్న ఇళ్లను క్రమబద్ధీకరించాలని ఆదేశించారు. ఇళ్ల క్రమబద్ధీకరణలో ఏమైనా ఇబ్బందులు వస్తే కేబినెట్‌కు పంపాలని... ఆమోదిస్తామన్నారు. ఇళ్ల క్రమబద్ధీకరణ పూర్తి చేయగలిగితే.. విజయవాడలో 60 వేల మందికి, విశాఖలో 30 వేల మందికి లబ్ది చేకూరుతుందని తెలిపారు. గుంటూరులో 22ఏ భూముల సమస్యలను పరిష్కరించాలని సీఎం ఆదేశించారు. బుడగ జంగాలను ఎస్సీల్లో చేర్చాలనే డిమాండ్ ఉందని.. దీనిపై కేంద్రంతో మాట్లాడతామన్నారు. కేంద్రం నుంచి అనుమతులు వచ్చేలోపు ఉద్యోగాలు మినహా ఎస్సీలకు వర్తింప చేసే ప్రతి ప్రయోజనాన్ని బుడ గజంగాలకు వర్తించేయాలని ఆదేశించారు. రాష్ట్రంలో బీసీ కులాల వెనుకబాటుతనం అధ్యయనం చేయడానికి ఓ ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేశామన్నారు. కమిషన్ ఇచ్చే నివేదిక ఆధారంగా స్థానిక సంస్థల్లో తగిన రిజర్వేషన్లు కల్పించేందుకు చర్యలు చేపడతామని చెప్పారు. బీసీ హాస్టళ్లల్లో ఆర్వో యూనిట్లు, సీసీ కెమెరాలు




ఏర్పాటు చేస్తున్నామని.. హాస్టళ్లకు మరమ్మతులు చేపట్టామని తెలిపారు. ముస్లిం జనాభా ఉన్న చోట 175 నియోజకవర్గాల్లోనూ రూరల్ ఆటోనగర్‌లు పారిశ్రామికవాడ సిద్ధం అవుతు ందని అన్నారు.

## కిడ్నీ రోగులకు అండగా ప్రభుత్వం

రాష్ట్రంలో కొత్తగా 12 డయాలసిస్ కేంద్రాలు
వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్

అమరావతి,మే8(శ్రీచక్ర) : రాష్ట్రంలో కిడ్నీ సమస్యలతో ఇబ్బంది పడుతున్న రోగులకు ప్రభుత్వం అండగా ఉంటుందని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. శుక్రవారం రాజధాని అమరావతిలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో కొత్తగా 12 డయాలసిస్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. ప్రైవేట్ ఏజెన్సీకి టెండర్ ద్వారా వీటి నిర్వహణ చేపడతాయని తెలిపారు. ఇప్పటికే కూటమి పాలనలో 12 డయాలసిస్ కేంద్రాలు ఏర్పాటు చేశామని ఆయన గుర్తు చేశారు. అదనపు డయాలసిస్ కేంద్రాలతో కలిపి మొత్తం 73 కిడ్నీ సమస్యతో ఇబ్బంది పడుతున్నవారికి అందుబాటులోకి వచ్చాయని మంత్రి సత్యకుమార్ వివరించారు. 'ప్రైమ్ మినిస్టర్ నేషనల్ డయాలసిస్ ప్రోగ్రాం' కింద రాష్ట్రంలోని సెకండరీ ఆసుపత్రుల్లో 61 కేంద్రాలు నడుస్తున్నాయని వివరించారు. వీటికి అదనంగా ఈ 12 కేంద్రాలు వస్తున్నాయని తెలిపారు. కొత్త కేంద్రాల రాకతో దూర ప్రాంతాలకు వెళ్లి రక్త శుద్ధి చేయించుకునే రోగులకు అవస్థలు తగ్గుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. పూర్తిగా ఉచితమని తెలిపారు. ఈ కేంద్రాల ఏర్పాటుకు కూటమి ప్రభుత్వం ఐదేళ్లకు కలిపి సుమారు రూ.30 కోట్ల వరకు ఖర్చు చేస్తుందని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ వివరించారు. ఇక ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా 2,721పైగా డయాలసిస్ మిషన్లు అందుబాటులో ఉన్నాయి. వాటిలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో 985 మిషన్లు, నెట్‌వర్క్ ఆసుపత్రుల్లో 1,736 డయాలసిస్ మిషన్లు ఉన్నాయి.

## సోనార్ బంగ్లా కోసం కృషి

మహనీయుల కలలు సాకారం చేస్తాం
దశాబ్దాలుగా భయం గుప్పిట్లో బెంగాల్
గో అక్రమ రవాణాకు కళ్లెం వేస్తాం
చొరబాటు దారులను పూర్తిగా తరిమికొడతాం
సరిహద్దుల్లో గట్టి నిఘా పెట్టి దేశాన్ని రక్షిస్తాం
కక్షసాధింపు రాజకీయాలకు బిజెపి దూరం
బిజెపి లెజిస్లేచర్ పార్టీ భేటీలో అమిత్ షా స్పష్టీకరణ

కోల్‌కతా,మే8(శ్రీచక్ర) సోనార్ బంగ్లా కలల సాకారానికి కొత్త ప్రభుత్వం పనిచేస్తుందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా చెప్పారు. తృణమూల్ కాంగ్రెస్, లెఫ్ట్ పార్టీలను ఓడిస్తూ తీర్పునిచ్చిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. బెంగాల్ ఎన్నికల్లో పలు బెదిరింపుల, హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్నప్పటికీ ప్రజలు బీజేపీపై విశ్వాసం ఉంచారని, తమ ప్రభుత్వం ఏర్పాటు కాగానే చొరబాటుదారులు, గోవుల అక్రమరవాణాకు పూర్తిగా క్లళెం వేస్తామని స్పష్టం చేశారు. పశ్చిమబెంగాల్ బీజేపీ శాసనసభాపక్ష నేతగా సువేందు అధికారిని కేంద్రం హోం మంత్రి అమిత్‌షా శుక్రవారంనాడు ప్రకటించారు. 'కాబోయే సీఎం'గా సువేందును అభివర్ణించారు. 'సోనార్ బంగ్లా లక్ష్య సాధన దిశగా పనిచేయడం, బెంగాల్ ప్రజల అంచనాలను నిలబెట్టడం మన బీజేపీ కార్యకర్తలందరి బాధ్యత అన్నారు. కవిగురు రవీంద్రనాథ్ ఠాగూర్ కలలు గన్న భయంలేని, ఆత్మగౌరవంతో తలెత్తుకుని జీవించే బెంగాల్ వైపు నేడు మన ప్రయాణం సాగుతోంది' అని అమిత్‌షా అన్నారు. బెంగాల్ లెజిస్లేటివ్ పార్టీ నేత ఎన్నిక ప్రక్రియను పర్యవేక్షించేందుకు కేంద్ర పరిశీలకుడిగా అమిత్‌షా శుక్రవారంనాడు హాజరయ్యారు. ఈ సమావేశంలో సువేందు పేరు ప్రతిపాదనకు రాగా, కొత్తగా ఎంపికైన ఎమ్మెల్యేలు ఏకగ్రీవంగా ఆమోదించారు. దీంతో సువేందు అధికారిని బీజేపీ లెజిస్లేటివ్ పార్టీ నేతగా అమిత్‌షా ప్రకటించారు. ఈనెల 9వ తేదీన కోల్‌కతాలోని బ్రిగేట్ పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగే కార్యక్రమంలో బీజేపీ ప్రభుత్వం ప్రమాణస్వీకారం చేయనుంది. ఈ సందర్భంగా అమిత్ షా మాట్లాడుతూ... కమ్యూనిస్ట్ పాలన నుంచి బెంగాల్‌లో భయం, హింసాత్మక వాతావరణం ఉందని, ఇది ఆ తర్వాత తీవ్రంగా మారిందని అమిత్ షా ఆరోపించారు. ఇలాంటి పరిస్థితుల్లో బెంగాల్ ప్రజలు బీజేపీకి మద్దతుగా నిలిచారని అన్నారు. ప్రజలు ఆకాంక్షలకు అనుగుణంగా 'సోనార్ బంగ్లా' లక్ష్యంతో ముందుకు సాగుతామని చెప్పారు. బెంగాల్ భయం రహిత సమాజం దిశగా వెళ్తుందని అన్నారు. గత 5 దశాబ్దాలుగా బెంగాల్ శాంతి భద్రతలు, ప్రజాస్వామ్యం, ఆర్థిక వ్యవస్థ పరంగా తీవ్రమైన ప్రతికూల రాజకీయాలను చూసిందని.. బెంగాల్ ప్రజలకు ప్రధాని మోడీ ఇచ్చిన హామీలను నెరవేర్చడం ఇప్పుడు బీజేపీ బాధ్యత అని అన్నారు. బెంగాల్ సంస్కృతి, సంప్రదాయాలను బలోపేతం చేస్తూ, రామకృష్ణ పరమహంస, స్వామి వివేకానంద, శ్రీ అరబిందో, రవీంద్రనాథ్ ఠాగూర్ వంటి వారు కోరుకున్న బెంగాల్ రాష్ట్రాన్ని తీర్చిదిద్దు తామని అన్నారు. ఈ విజయం చాలా ముఖ్యమైందని, 1950లో ప్రారంభమైన సైద్ధాంతిక ప్రయాణం నేడు బెంగాల్‌కు చేరుకుందని, శ్యామా ప్రసాద్ ముఖర్జీ జన్మస్థలంలో బీజేపీ ప్రభుత్వం కొలువుదీరుతుండటం ఒక చారిత్రక ఘట్టమని చెప్పారు.

# సంపాదకీయం

## విజయ్ కంటే.. రాజేంద్ర అర్లేకరే ఫేమస్

దేశవ్యాప్తంగా కొద్దిరోజులుగా తమిళనాడు రాజకీయాలు సృష్టిస్తున్న సంచలనం మామూలుగా లేదు. ఈ ఎన్నికల్లో తమిళనాడు ప్రజలు ఏ పార్టీకి కూడా వన్ సైడ్ విక్టరీ ఇవ్వలేదు. ప్రభుత్వ వ్యతిరేకతను.. ప్రతిపక్షం పార్టీ మీద ఉన్న ఆగ్రహాన్ని ఏకకాలంలో ప్రదర్శించారు. అభిమానాన్ని కూడా చూపించారు. ఫలితంగా మూడు పార్టీలలో దేనికి కూడా గొప్పగా చెప్పుకునే మెజారిటీ రాలేదు. దీంతో ఈసారి తమిళనాడులో బంపర్ మెజారిటీ ఏ పార్టీ సాధించలేకపోయింది. కనీసం మ్యాజిక్ ఫిగర్ కు దగ్గరగా కూడా రాలేకపోయింది. దీంతో పొత్తులు.. సంకీర్ణాల గురించి చర్చ నడుస్తూనే ఉంది. అయితే ఇంతవరకు తమిళనాడులో ఏర్పడిన సందిగ్ధం తీరలేదు.విజయ్ పార్టీకి అత్యధికంగా స్థానాలు వచ్చినప్పటికీ.. ఆయనకు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే బలం లేదు. ఇతర పార్టీల నేతలను కూడగట్టే ప్రయత్నం చేసినప్పటికీ అది సాధ్యం కావడం లేదు. దీంతో తమిళనాడులో రకరకాల రాజకీయాలు సాగుతూ ఉన్నాయి. ఇప్పటికే డీఎంకే తమిళనాడు రాజకీయాల మీద క్లారిటీ ఇచ్చేసింది. తాము ఎవరికి సపోర్ట్ చేయమని.. ప్రజల ఓటింగ్ ద్వారా లభించిన ప్రతిపక్ష స్థానాన్ని కొనసాగిస్తామని డీఎంకే అధినేత స్టాలిన్ ప్రకటించారు. దీంతో తమిళనాడులో రాజకీయాలు మరో మలుపు తీసుకున్నాయి. ఇప్పటికే రిసార్ట్ నుంచి ఎమ్మెల్యే విజయ్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.విజయ్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు బుధవారం గవర్నర్ ను కలిశారు. కాకపోతే గవర్నర్ అడిగిన ప్రశ్నలకు టీవీకే అధినేత వద్ద సమాధానాలు లేకుండా పోయాయి. దీంతో గురువారం జరగాల్సిన ప్రమాణ స్వీకారం రద్దయింది. అంతేకాదు ఇప్పట్లో తమిళనాడులో ప్రభుత్వం ఏర్పడే అవకాశం కనిపించడం లేదు.తమిళనాడు రాజకీయాల్లో ఈ సందిగ్ధత కొనసాగుతున్న నేపథ్యంలో ఒక వ్యక్తి విజయ్ కంటే ఎక్కువ ప్రాచుర్యం పొందారు. మీడియా కూడా ఆయన గురించి విశేషంగా కథనాలను ప్రసారం చేస్తోంది. ఆ వ్యక్తి రాజకీయాలతో సంబంధం ఉన్నవారు కాదు. పార్టీలతోనూ సంబంధం ఉన్నవారు కాదు. ఆయన మరెవరో కాదు తమిళనాడు గవర్నర్ రాజేంద్ర అర్లేకర్. ఇటీవల విజయ్ గవర్నర్ కార్యాలయం వద్దకు వెళ్ళినప్పుడు రాజేంద్ర సాదరంగా స్వాగతం పలికారు. మెజారిటీ చూపిస్తేనే టీవీకే ప్రభుత్వ ఏర్పాటుకు అనుమతి ఇస్తామని అన్నారు. దీంతో రాజేంద్ర మీద తీవ్రస్థాయిలో చర్చ జరుగుతుంది. కొన్ని పార్టీలు రాజేంద్ర తీరును తీవ్రస్థాయిలో విమర్శిస్తున్నాయి. ఆయన వ్యవహరిస్తున్న తీరు ఏమాత్రం బాగోలేదని మండిపడుతున్నాయి. కమలహాసన్ నుంచి మొదలు పెడితే విశాల్ వరకు అందరు గవర్నర్ తీర్పట్ల మండిపడుతున్నారు.తమిళనాడు రాజకీయాలలో సస్పెన్స్ వీడటం లేదు. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో అతిపెద్ద పార్టీగా అవతరించిన విజయ్ టీవీకే పార్టీకి.. ప్రభుత్వ ఏర్పాటు కోసం గవర్నర్ రాజేంద్ర ఆర్లేకర్ అనుమతి ఇవ్వకపోవటంపై సర్వత్రా చర్చ జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో తమిళనాడు రాజకీయ పరిణామాలపై లోక్‌సత్తా వ్యవస్థాపకులు జయప్రకాష్ నారాయణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. తన అధికారిక ఎక్స్ ఖాతా ద్వారా తాజా రాజకీయ పరిణామాలు, తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. తమిళనాడులో ప్రభుత్వ ఏర్పాటుకు టీవీకే విజయ్‌ను గవర్నర్ అనుమతించకపోవటం అన్యాయమైన చర్యగా జయప్రకాష్ నారాయణ్ పేర్కొన్నారు.గవర్నర్ తీరు అప్రజాస్వామికమే కాకుండా.. రాజ్యాంగ స్ఫూర్తికి, మౌలిక సూత్రాలకు పూర్తిగా విరుద్ధమని విమర్శించారు. ప్రభుత్వానికి శాసనసభ మద్దతు ఉందా, లేదా అనే విషయం తేల్చాల్సింది అసెంబ్లీలో కానీ.. రాజ్‌భవన్‌లో (లోక్ భవన్) కాదని జయప్రకాష్ నారాయణ్ అభిప్రాయపడ్డారు. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని.. విజయ్‌ను ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించేలా గవర్నర్‌కు సూచించాలని అన్నారు. బలనిరూపణ ద్వారా శాసనసభలో ప్రభుత్వాన్ని ఓడించేంత వరకూ.. మైనారిటీ ప్రభుత్వమైనా పాలన సాగించవచ్చని జయప్రకాష్ నారాయణ్ పేర్కొన్నారు. ఇలాంటి ఘటనలు గతంలో ఎన్నో జరిగాయన్న జేపీ.. 1969లో కాంగ్రెస్ చీలిక తర్వాత ఇందిరా గాంధీ ప్రభుత్వం ఏర్పాటు, 1991 నుంచి 1996 వరకూ పీవీ నరసింహారావు పాలనను గుర్తు చేశారు.రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉండి పక్షపాత రాజకీయాలు చేసే హక్కు గవర్నర్లకు లేదని జయప్రకాష్ నారాయణ్ స్పష్టం చేశారు. తమిళనాడులో ప్రస్తుతమున్న రాజకీయ సంస్కృతిని తిరస్కరిస్తూ తమిళ ప్రజలు అసాధారణమైన తీర్పును ఇచ్చారని.. గవర్నర్ ఆ తీర్పును అగౌరవపరచడం రాజకీయాలపై ప్రజల విశ్వాసాన్ని మరింత దెబ్బతీసి, ప్రజాస్వామ్యాన్ని బలహీనపరుస్తుందని జయప్రకాష్ నారాయణ్ అభిప్రాయపడ్డారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇలాంటి చర్యలు.. వీధి పోరాటాలకు, ప్రభుత్వాల పతనానికి ఎలా దారితీస్తాయో పొరుగు దేశాలలో చూశామని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, హోం మంత్రి అమిత్ షా వివేకం, ముందుచూపుతో వ్యవహరించి, తమిళనాడులో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి అతిపెద్ద పార్టీగా నిలిచినవారిని ఆహ్వానించమని గవర్నర్‌కు సలహా ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

# గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ కు రుణపడి ఉంటాం:ఎల్లసిరి.కృష్ణయ్య వెల్లడి..,

**తిరుపతి పార్లమెంట్ మైనార్టీ అధ్యక్షులు షేక్.జలీల్ అహ్మద్ కు కృతజ్ఞతలు...., రుద్రవరంలో సప్లై ఛానల్ కాలువ పనులు ప్రారంభం**



కోట : మే 8 (శ్రీ చక్ర):కోట మండలంలోని రుద్రవరం పంచాయతీలో సప్లై ఛానల్ కాలువ పూర్తిగా పిచ్చి మొక్కలు, తదితర పెద్ద మొక్కలతో నిండి ఉండడంతో రైతులకు సాగునీరు అందక నానా రకాలుగా ఇబ్బందులు ఎదుర్కోవడం జరిగింది.అయితే ఈ సమస్యను రుద్రవరం మాజీ సర్పంచ్ ఎల్లసిరి. కృష్ణయ్య కోట మండలంలోని తిరుపతి పార్లమెంటు మైనార్టీ అధ్యక్షులు షేక్.జలీల్ అహ్మద్ దృష్టికి తీసుకురావడం జరిగింది. దీంతో షేక్.జలీల్ అహ్మద్ గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ తో వివరించగా తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ 3 లక్షల రూపాయలను సప్లై ఛానల్ కాలువ పనులకు గాను మంజూరు చేయడం జరిగింది.ప్రస్తుతం జేసిబి సాయంతో ఆయా పనులను ప్రారంభించడం జరిగింది.దీంతో రుద్రవరం గ్రామ రైతులు గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్, తిరుపతి పార్లమెంట్ మైనార్టీ అధ్యక్షులు షేక్ జలీల్ అహ్మద్ లకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం రుద్రవరం మాజీ సర్పంచ్ ఎల్లసరి.కృష్ణయ్య మాట్లాడుతూ నాయుడుపేట సమీపంలో ఉన్న షుగర్ ఫ్యాక్టరీ నుండి రుద్రవరం వరకు వచ్చే మామిడి కాలువ పిచ్చి మొక్కలతో గుమికూడి ఉండడంతో మీరు అందక ఇబ్బందులకు గురైందన్నారు.ఈ నేపథ్యంలో ఈ విషయాన్ని టిడిపి నాయకులు షేక్ జలీల్ అహ్మద్ దృష్టికి తీసుకు వెళ్ళగా ఆయన ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ తో మాట్లాడి సమస్యకు పరిష్కారం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా చెరువు సప్లై ఛానల్ పనులకు అడిగిన వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సునీల్ కుమార్,తిరుపతి పార్లమెంట్ మైనార్టీ అధ్యక్షులు షేక్ జలీల్ అహ్మద్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లిఖార్జున్,ఎల్లసిరి. రమణయ్య,వెంకటేశ్వర్లు, వీరయ్య,చిన్నయ్య,శ్రీనివాసులు, తదితరులు ఉన్నారు.

# సహజ వ్యవసాయ విధానాలతో భూసారం పరిరక్షణ

**నవధాన్యాల సాగుతో భూసారం పెంపు రసాయన ఎరువుల భారాన్ని తగ్గిద్దాం**





రామచంద్రపురం,మే8( శ్రీచక్ర) భూసారాన్ని పెంచి రసాయనాలు ఎరువుల భారం తగ్గించేలా నవధాన్యాల సాగు నేల తల్లికి మేలని మంత్రి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం, డి ఆర్ డి ఏ పి డిరాంబాబు, వ్యవసాయ శాఖ ఏడిఏ నాగ కుమార్ పిలుపు ని చ్చారు.రామచంద్రపురం మండలంలో భూసారాన్ని పెంపొందిస్తూ రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించే లక్ష్యంతో నవధాన్యాల సాగు కార్యక్రమాన్ని వ్యవసాయ శాఖ, మహిళా సంఘాల అనుబంధ శాఖల ఆధ్వర్యంలో శుక్రవారం ప్రారంభించారు.రామచంద్రపురం మండల సమాఖ్య కార్యాలయంలో ప్రత్యేకంగా తయారు చేసిన నవధాన్యాల విత్తన కిట్లను రైతులు, మహిళా సంఘ సభ్యులకు వాసంశెట్టి సత్యం చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహజ వ్యవసాయ విధానాల ద్వారా నేల సారాన్ని కాపాడుకోవడం ఎంతో అవసరమని, నవధాన్యాల సాగు రైతులకు దీర్ఘకాలిక ప్రయోజనాలను అందిస్తుందని పేర్కొన్నారు.కోనసీమ జిల్లా డి ఆర్ డి ఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ రాంబాబు మాట్లాడుతూ పి ఎమ్ డి ఎస్ విత్తనాల కిట్ల తయారీకి మహిళా సంఘాల ద్వారా రూ.3 లక్షల ఆర్థిక సహాయం అందించి, ఆ నిధులతో విత్తనాలను కొనుగోలు చేసి రైతులకు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. మహిళా సంఘాలు వ్యవసాయ రంగంలో కీలక పాత్ర పోషించడం ఆనందదాయకమన్నారు.రామచంద్రపురం వ్యవసాయ శాఖ ఏ డి ఏ నాగ కుమార్ మాట్లాడుతూ 31 రకాల నవధాన్యాలతో తయారైన ఈ విత్తనాలను పంట కోతకు వారం రోజుల ముందు చేలల్లో చల్లితే, అనంతరం అవి మొలకెత్తి పెరిగిన తర్వాత కలియదున్నడం ద్వారా నేలలో సహజ పోషకాలు పెరుగుతాయని వివరించారు. దీనివల్ల భూసారం మెరుగుపడి, తదుపరి పంటలకు అవసరమైన పోషకాలు సహజంగా అందుతాయని తెలిపారు. భూమిలో తేమ శాతం ఉంచే శక్తి ని పెంపొందించి, తదుపరి పంట బెట్టను తట్టుకోనే శక్తి ని పెంపొందించి ఆరోగ్యకరమైన పంట పెరుగుతుందన్నారు.ఈ కార్యక్రమం లో డి ఆర్ డి ఏ పీడీ రాంబాబు, ఏ డి ఏ నాగబాబు, రైతులు, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు వి.వి.వి కుమారి, ఏపీఎం శ్రీధర్, వివో ఏ లు , ఎంఎస్ అకౌంటెంట్, ఏపీసీఎన్ ఎఫ్ సిబ్బంది మరియు మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# ఐక్యతతో పార్టీ అభివృద్ధికి పాటుపడాలి. కోనసీమ జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి సలాది వీరబాబు



కాజులూరు, మే 8( శ్రీచక్ర)ఐక్యమత్యంతో ప్రతి ఒక్కరూ పార్టీ అభివృద్ధికి పాటుపడాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి సలాది వీరబాబు ఆ పార్టీ కార్యకర్తలు సూచించారు. ఈ మేరకు ప్రతి నెల మొదటి వారం మండల కార్యవర్గ సమావేశం జరుపాన్న బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్, జిల్లా పార్టీ అధ్యక్షులు అడబాల సత్యనారాయణ పిలుపుమేరకు భారతీయ జనతా పార్టీ కాజులూరు మండల కార్యవర్గ సమావేశం మండల కేంద్రమైన కాజులూరులో నిర్వహించారు. మండల అధ్యక్షులు పుణ్యమంతులు శివాజీ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మండల ఇంచార్జ్ సలాది శేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి సలాది వీరబాబులు హాజరయ్యారు. పార్టీ బలోపేతానికి అన్ని మోర్చాల అధ్యక్షుల్ని నియమిస్తున్నట్లు మండల అధ్యక్షులు పుణ్యమంతుల శివాజీ తెలియజేసారు. అలాగే మన ఊరు మన జెండా అన్ని గ్రామాల్లో ఇప్పటికే చాలా వరకు పూర్తయ్యాయని మిగిలిన గ్రామాలు కూడా బుక్ చేసిన కార్యకర్తలు అందరూ ముందుకు రావాలని చురుగ్గా పనిచేయాలని సూచనలు చేశారు. అలాగే జనతా వారిది కార్యక్రమంలో భాగంగా ప్రతి సోమవారం మీ సమస్యలను మీ గ్రామంలో ఉన్న సమస్యలను తెలియజేస్తే పరిష్కార దిశగా గట్టి ప్రయత్నం చేస్తామని కార్యకర్తలందరూ గ్రామాల్లో ఉన్న సమస్యలను ప్రజల వద్దకు వెళ్లి తెలుసుకొని పరిష్కరించే దిశగా పనిచేయాలని సూచించారు. భారతీయ జనతా పార్టీ ఎదుగుదలకు మండలంలో పార్టీ సూచనలు మేరకు అన్ని కార్యక్రమాలు చేస్తున్నామని ప్రజలు బిజెపి వెంట నరేంద్ర మోడీ వెంట ఉన్నారని కార్యకర్తలందరూ భారతీయ జనతా పార్టీ అభివృద్ధికి మరింత చురుకుగా పనిచేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి సలాది వీరబాబు కోరారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా మోర్చా నాయకురాలు తలాటం అమ్మాజీ, కార్యదర్శి బందారు సత్యనారాయణ, జక్కా శ్రీనివాసు వాసంశెట్టి రామకృష్ణ,నిమ్మన రాజేష్,సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఏలూరు జిల్లాలో దారుణం.

**అక్రమ సంబంధానికి అడ్డు వస్తున్నాడని 12 లక్షలు సుపారి ఇచ్చి భర్తను హత్య చేయించిన భార్య**

ఏలూరు ,ఏలూరు జిల్లాలో దారుణం చోటుచేసుకుంది. అక్రమ సంబంధానికి అడ్డు వస్తున్నాడని 12 లక్షలు సుపారి ఇచ్చి భర్తను అతి కిరాతకంగా హత్య చేయించింది భార్య. ఈ కేసుకు సంబంధించిన వివరాలను ఏలూరు జిల్లా కార్యాలయంలో ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ వెల్లడించారు. ఆగిరిపల్లి మండలం, వడ్లమాను గ్రామానికి చెందిన రెడ్డి సలోమన్ రాజు, రెడ్డి దుర్గామణి భార్యాభర్తలు. గత మూడు సంవత్సరాలుగా వడ్లమాను సచివాలయంలో పనిచేసిన పలగాని వెంకన్నబాబుతో అక్రమ సంబంధం పెట్టుకుంది. సదరు విషయం భర్త రెడ్డి సులోమన్ రాజు తెలియడంతో తన భార్యను తరచూ వేధిస్తూ, కొట్టేవాడు. దీంతో దుర్గామణి తన భర్తను అడ్డు తొలగించుకునేందుకు ప్రియుడు వెంకన్నబాబుతో మాట్లాడి సుమారు రూ.12 లక్షల రూపాయలు సాయి శ్రీనివాస్, జస్వంత్ రాయ్ లతో మాట్లాడి సుపారీ ఇచ్చి సాల్మన్ రాజును హత్య చేయించేందుకు ప్లాన్ చేశారు. గత నెల 17వ తేదీ రాత్రి సులేమాన్ రాజును కారులో ఎక్కించుకుని కొండపావులూరు సమీపంలోని జగనన్న ఇళ్ల సముదాయం వద్ద ఎన్డీఆర్ఎఫ్ గేటు దగ్గరకు తీసుకెళ్లారు. అక్కడ సులేమాన్ మెడకు చార్జింగ్ వైరు బిగించి ఈ కేసులో భార్య తో పాటు నలుగురు ముద్దాయిలను కేసును అన్ని కోణాల్లో దర్యాప్తు చేసిన పోలీసులు నిందితులైన కలతోటి సాయిశ్రీనివాస్, మద్దాలి జశ్వంత్‌రాయ్, కలతోటి మణికంఠ, పలగాని వెంకన్నబాబు, రెడ్డి దుర్గామణిలను గన్నవరం వద్ద గురువారం అరెస్టు చేశారు. కారు, 5 సెల్‌ఫోన్లు, 5 బీరు సీసాలు, సెల్‌ఫోన్ పవర్ బ్యాంక్ చార్జింగ్ కేబుల్ వైరు, రూ.75 వేల నగదు స్వాధీనం చేసుకున్నారు

# మద్యం తాగి నడిపితే కఠిన చర్యలు : ఎస్ఐ మల్లికార్జున



మంత్రాలయం, మే8, (శ్రీచక్ర) : మద్యం తాగి వాహనాలు నడిపితే కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ మల్లికార్జున హెచ్చరించారు. మండలంలోని చట్నీహళ్లి సమీపంలో ఉన్న అభయ ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద శుక్రవారం సిబ్బందితో కలిసి డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు.మద్యంసేవించి వాహనంనడపడం ప్రాణాంతకమని,పట్టుబడితేలైసెన్స్ రద్దుతో పాటు జైలు శిక్ష తప్పదన్నారు. వాహనదారులు నిబంధనలు పాటించాలని సూచించారు.

# కిశోరి బాలికలకు అవగాహన కల్పిస్తున్న అంగన్వాడి సూపర్వైజర్ ఐ.క్రిష్ణమ్మ




కోట : మే 8 (శ్రీ చక్ర):కోట మండలంలోని స్థానిక శ్రీ లక్ష్మమ్మ గిరిజన కాలనీలో కోట ఐసిడిఎస్ ప్రాజెక్టు సీడిపిఓ ముని కుమారి ఆధ్వర్యంలో కిశోరి బాలికలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ ఐ.కృష్ణమ్మ కిశోరి బాలికలకు పలు విషయాలను వివరించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ ఐ.కృష్ణమ్మ మాట్లాడుతూ కిశోరీబాలికలకు రక్తహీనత,ఐరన్ లోపం వలన కలిగే అనీమియా ,వ్యక్తిగత పరిశుభ్రత గురించి, ఐరన్ అధికంగా ఉండే ఆహారాలు మాంసం,గుడ్డు,ఆకుకూరలుమొదలైనవి తీసుకోవాలని తెలిపారు .అంతేకాకుండా 14 సంవత్సరాల నుండి 18 సంవత్సరాల లోపు కిశోరి బాలికలు ఆహార నియమావళిలో తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త టీ.పెంచలమ్మ,కిశోరీ బాలికలు పాల్గొన్నారు.

# కల్లూరు కొత్తపాలెం లో ఘనంగా శ్రీ వెంకటేశ్వర స్వామి ఉత్సవాలు..,

**నేడు హాజరు కానున్న పలువురు ప్రముఖులు...,**

**ప్రముఖ పారిశ్రామికవేత్త,టిడిపి యువ నాయకులు,శ్రీ వెంకటేశ్వర స్వామి ఉత్సవాల నిర్వాహకులు దువ్వూరు జనార్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు విస్తృత ఏర్పాట్లు...,**



కోట :మే 8 (శ్రీ చక్ర): వాకాడు మండలంలోని కల్లూరు కొత్తపా లెం గ్రామంలో నూతనంగా ప్రతిష్టించిన శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో రెండో రోజు శుక్రవారం శుభోదయంన,విశ్వకే శనారాధన, గణపతి పూజతో,మూల మంత్ర గాయత్రీ హోమము లతో కార్యక్రమాలు ప్రారంభమై,ఈ ఆదివాసి సమయంలో శ్రీ వెంకటేశ్వర స్వామి భక్తులంతా నూతన విగ్రహములకు ఆవుపాలతో అభిషేకం చేయడం జరిగింది.శ్రీ వెంకటేశ్వర స్వామి ఉత్సవాల నిర్వాహకులు,ప్రముఖ పారిశ్రామికవేత్త,టిడిపి యువ నాయకులు దువ్వూరు జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు.అదేవిధంగా వేద పండితుల సూచనలు సలహాలతో ఆదివాస సమయంలో నూతన విగ్రహాలకు క్షీరాభిషేకం,ప్రతి విశేష పూజా కార్యక్రమం అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. అయితే నెల్లూరు,తిరుపతి జిల్లాల స్థాయిలో కోట,వాకాడు,చిట్టమూరు, చిల్లకూరు,తదితర ప్రాంతాల నుండి వచ్చే భక్తుల సౌకర్యార్థం, పలు రకాల విస్తృత ఏర్పాట్లు అంగరంగ వైభవంగా ఏర్పాటు చేయడం జరిగింది. పలు రకాల పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు స్వామివారి అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా సాయంత్రం పలు పూజ కార్యక్రమాల్లోనూ అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారుల అన్నమయ్య సంకీర్తన సంగీత కార్యక్రమాల్లో భారీ సంఖ్యలో పాల్గొనడం జరిగింది.అంతేకా కుండా చివరి రోజు శనివారం భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీర్వాదం తీసుకోవాలని దువ్వూరు. జనార్దన్ రెడ్డి కోరారు.

## పదేపదే చెప్పాలా..? పద్ధతి మార్చుకోరా..?

### పారిశుద్ధ్య పర్యవేక్షక సిబ్బందిపై కమిషనర్ అసహనం





కర్నూలు, మే 8 (శ్రీచక్ర): నగరంలో మెరుగైన పారిశుద్ధ్యమే ధ్యేయంగా జారీ చేసిన కీలక ఆదేశాల అమలులో ఎందుకింత నిర్లక్ష్యం..? పదేపదే చెప్పాలా..?తానువచ్చిరెండునెలలు అవుతున్నా ఇంకా పద్ధతి మార్చుకోరా..? అంటూ నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు అసహనం వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన వై. జంక్షన్‌లోని 16వ శానిటేషన్ డివిజన్‌లో మస్టర్ తనిఖీ నిర్వహించారు. బళ్ళారి చౌరస్తా, సీతరాంనగర్, ఆశోః? నగర్, రోజ స్ట్రీట్ తదితర ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఉదయం 5:30 గంటలకల్లా విధుల్లో ఉండాలని ఆదేశాలు ఉన్నప్పటికీ, సిబ్బంది మస్టర్ వద్దకే రాకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. పుష్‌కార్ట్ వెంట తీసుకుని రహదారి ఇరువైపులా స్వచ్ఛత పనులు పూర్తి చేసిన అనంతరం, వ్యర్థాలను పూర్తిగా తొలగించాలని ఆదేశించినప్పటికీ అమలు చేయకపోవడంపై పద్ధతి మార్చుకోవాలని హెచ్చరించారు. కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం. రఘు, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు శాలిబాష, మునిస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఆటంకాలు లేకుండా డబుల్ రైల్వే లైన్ పనులు

**నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు**

**ఈద్గా నుండి చెన్నమ్మ సర్కిల్‌కు రహదారి అనుసంధానం**



కర్నూలు, మే 8 (శ్రీచక్ర): నగరంలోని ఆనంద్ థియేటర్ సమీపంలో డబుల్ రైల్వే ట్రాక్ పనులకు ఎలాంటి ఆటంకాలు లేకుండా చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు సూచించారు. శుక్రవారం ఆయన ఈద్గా వద్ద డబుల్ ట్రాక్ వద్ద చేపట్టాల్సిన చర్యలను పరిశీలించారు. పైప్‌లైన్‌లు, కల్వర్టులు, డ్రైనేజీ కాలువల తరలింపునకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైల్వే అధికారులతో సమన్వయం చేసుకుని మున్సిపల్, ఆర్ & బి, జలవనరుల, విద్యుత్ తదితర శాఖల అధికారులతో కలిసి పనులను చేపట్టాలని సూచించారు. నిర్మాణ సమయంలో ప్రత్యామ్నాయ రహదారి పనులను మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగ అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. అదేవిధంగా ఈద్గా వద్ద రైల్వే ట్రాక్ పక్కన నుంచి ఇందిరమ్మ కట్ట మీదుగా చెన్నమ్మ సర్కిల్ సమీపంలోని జాతీయ రహదారికి అనుసంధానం చేసే నూతన మార్గ ప్రతిపాదనలను పరిశీలించారు. కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ మన్సూరుద్దీన్, ఎస్ఈ రమణమూర్తి, ఎంఈ మనోహర్ రెడ్డి, డీఈ కృష్ణలత, రైల్వే, ఆర్ & బి శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సహాయం చేయడం వల్ల వచ్చే సంతృప్తి వెలకట్టలేనిది.... డాక్టర్. శంకర్ శర్మ



కర్నూలు, మే 8 (శ్రీచక్ర): కర్నూలు సమీపంలోని దామోదరం సంజీవయ్య బాలసదనంకు డాక్టర్ శంకర్ శర్మ వాటర్ ట్యాంక్ శుక్రవారం విరాళంగా ఇచ్చారు. బాలసదనంలో నివాసం ఉంటున్న చిన్నారులకు తనవంతు సహాయం ఎల్లప్పుడూ ఉంటుందని డాక్టర్. శంకర్ శర్మ తెలిపారు. తల్లిదండ్రులు లేని పిల్లల భాధ్యతను ప్రభుత్వం తో పాటు సమాజంలో ఉండే విద్యావంతులు, ఉద్యోగులు సైతం సహాయం చేయాలని సూచించారు. మంచిగా చదువుకొని ఉన్నతస్థాయి లో ఉండాలని చిన్నారులకు తెలియజేశారు. చదువుతో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకొని ఆరోగ్యంగా ఉండాలన్నారు. పిల్లలకు మంచి పౌష్టికాహారం ఇచ్చి ఆరోగ్యం పై దృష్టి పెట్టాలని అధికారులకు వివరించారు. ఈకార్యక్రమంలో బాలసదనం ఇంచార్జ్ విజయ, యోగా శిక్షకురాలు శ్వేతా పాల్గొన్నారు.

# పంట కాల్వల పునరుద్ధరణ పనులు-ఆనందంలో రైతన్నలు

## పెద్దటేకూరు పంట కాల్వ పూడికతీత పనులతో రైతులలో చిగురిస్తున్న ఆశలు





కర్నూలు, మే 8 (శ్రీచక్ర): కర్నూలు జిల్లాలో సాగునీటి రంగంలో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకుంటున్నాయి. రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్యక్రమం 'జలధార-జలహారతి' ద్వారా జిల్లాలోని చెరువులు, కుంటలు పునరుజ్జీవం పోసుకుంటున్నాయి. దశాబ్దాలుగా జిల్లాను వెన్నాడుతున్న కరువు రక్కసిని తరిమికొట్టేందుకు జిల్లా యంత్రాంగం సరికొత్త వ్యూహంతో ముందుకు సాగుతోంది. జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి దిశానిర్దేశంలో 'జలధార-జలహారతి' పథకం అద్భుతంగా రూపుదిద్దుకుంటోంది. సాగునీటి శాఖ అధికారుల సమన్వయంతో క్షేత్రస్థాయిలో పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. కర్నూలు జిల్లా, కల్లూరు మండలం, పెద్ద టేకూరు గ్రామములో అధిక కుటుంబాలు వ్యవసాయం, పాలవ్యాపారంపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. ఇక్కడికి సమీపములో హెచ్.ఎన్.ఎన్.ఎస్ ప్రధాన కాల్వ వెళ్ళుతున్నప్పటికి అధిక శాతం రైతులు మెట్ట వ్యవసాయమే జీవనాధారంగా చేసుకొని పంటలు పండించుకొంటూ జీవిస్తున్నారు. ప్రస్తుతం వర్షాభావ పరిస్థితులు నెలకొని వర్షాలు సకాలంలో కురువక పంటలు సరిగా పండక, పండించిన పంటకు మార్కెట్లో గిట్టుబాటు ధర లభించక రైతన్నలు నష్టాల బాటలో పయనిస్తున్నారు. ఈ సమయంలో గ్రామంలో వి బి జి రామ్ జి పథకం ద్వారా గ్రామాలలోని కుంటల్లో, చెరువుల్లో, వంకల్లో పుడికతీత పనులు చేపట్టుటకు హెచ్.ఎన్.ఎన్.ఎస్ ప్రధాన కాల్వ నుంచి కోటేశ్వర రావు పొలం వరకు కాల్వ పునరుద్ధరణ పనులు రెండు అడుగుల లోతుతో 1200 మీటర్ల పొడవున వి బి జి రామ్ జి పథకం ద్వారా శ్రామికులతో పనులు చేపట్టుటకు రూ.4,48,113/- నిధులు మంజూరు చేశారు. ఈ పనులను జలధార-జలహారతి కార్యక్రమములో భాగంగా శ్రామికులతో చురుకుగా చేయిస్తున్నారు. గ్రామసమీపంలో పనులు కల్పించటంతో ఇటు శ్రామికులు ఆనందంగా ఉదయాన్నే వచ్చి పనులు చేస్తున్నారు. పంట కాల్వ పునరుద్ధరణతో రెండుకార్ల పంటలు పండించుకోవచ్చునని రైతులు ఆనందంగావున్నారు. పంటకాల్వ పూడిపోవడంతో నీరురాక, సాగునీరు పెట్టక పొలాలు వర్షాధారం ద్వారానే మెట్ట పంటలు సాగు చేసుకొనే వారు పెద్దటేకూరు గ్రామ రైతులు. వి బి జి రామ్ జి పథకం ద్వారా జలధార-జలహారతి కార్యక్రమములో పంటకాల్వల పునరుద్ధరణకై పుడికతీత పనులు చేస్తున్నారు. దీంతో కాలవకు ఇరువైపుల వున్న 150 ఎకరాల చిన్న, సన్నకారు రైతుల భూములకు సాగునీరు అందుతుంది. దీంతో ఈ భూముల్లో రెండుకార్ల పంటలు సాగునీటితో పండించుకోవచ్చునని, లాభాలు వస్తాయని ఇక్కడి రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు×పంటలకోసం గతంలో చేసిన అప్పులు తీరుతున్నాయి..పెద్ద టేకూరు రైతు చిన్న రాముడుగతంలో పంటకాల్వ పూడిపోవడంతో నీరురాక, సాగునీరు పెట్టక పొలాలు వర్షాధారం ద్వారానే మెట్ట పంటలు సాగు చేసుకొని నష్టాల పాలు అయ్యామన్నారు. ప్రస్తుతం వి బి జి రామ్ జి పథకం ద్వారా జలధార-జలహారతి కార్యక్రమములో పంటకాల్వల పునరుద్ధరణకై పుడికతీత పనులు చేస్తున్నారు. పనులు పూర్తయితే కాలవకు ఇరువైపుల వున్న 150 ఎకరాల చిన్న, సన్నకారు రైతులకు చెందిన భూములకు సాగునీరు అందుతుందని రెండుకార్ల పంటలు సాగుచేసుకోవటానికి వీలవుతుందని పంటకాల్వల పునరుద్ధరణకై సహకరించిన అధికారులకు రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

# దశాబ్దాల క్రమబద్ధీకరణ సమస్యకు క్షణాల్లో పరిష్కారం

## ఎల్ఆర్‌యస్ మేళా మరో రెండు రోజులు
## త్వరగా క్రమబద్ధీకరించుకోని ప్లాట్లపై కఠిన చర్యలు

కర్నూలు,మే 8 (శ్రీచక్ర): నగరంలో సొంతిల్లు కట్టుకోవాలనే ఆశతో, తక్కువ ధరకు లభిస్తోందనే నమ్మకంతో అనధికార లేఅవుట్లలో ప్లాట్లు కొనుగోలు చేసి మోసపోయిన ఎంతోమందిప్రజలకు ఇప్పుడు ఊరట లభిస్తోంది. రియల్టర్ల మాటలు నమ్మి, దశాబ్దాలుగా మౌలిక సదుపాయాలు లేక, బ్యాంకు రుణాలు అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలు ఇప్పుడు ఎల్ఆర్‌యస్ మేళాలో క్షణాల్లో క్రమబద్ధీకరణ పత్రాలు పొందుతున్నారు. ఎల్ఆర్‌యస్ మేళాపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల ఎల్ఆర్‌యస్ దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ముగిసిన విషయం తెలిసిందే. 800కు పైగా దరఖాస్తులు షార్ట్‌ఫాల్, ఫీ ఇంటిమేషన్ తదితర సమస్యల కారణంగా నెలల తరబడి పెండింగ్‌లో ఉన్నాయి. దీంతో నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు ప్రత్యేక చొరవ తీసుకుని, పట్టణ ప్రణాళిక విభాగ అధికారులు, సిబ్బంది, ప్లానింగ్ కార్యదర్శులు, ఎల్‌టిపిలతో కలిసి స్థానిక ఎస్‌బీఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి ఎల్ఆర్‌యస్ మేళాకు శ్రీకారం చుట్టారు. తొలుత గురు, శుక్రవారాల్లో నిర్వహించగా, విశేష స్పందన దృష్ట్యా మరో రెండు రోజుల పాటు మేళాను పొడిగిస్తూ ఆదేశాలు జారీ చేశారు. దీంతో శని, ఆదివారాలు సైతం మేళా కొనసాగనుంది.

**క్రమబద్ధీకరించుకోని ప్లాట్లపై కఠిన చర్యలు:** ఎల్ఆర్‌యస్ పథకానికి దరఖాస్తు చేసుకుని ఫీ ఇంటిమేషన్ వచ్చిన వారు, అలాగే షార్ట్‌ఫాల్‌కు సంబంధించిన అవసరమైన పత్రాలు సమర్పించని వెంచర్లపై చర్యలు తీసుకుంటామని కమిషనర్ చల్లా ఓబులేసు స్పష్టం చేశారు. కాబట్టి దరఖాస్తుదారులు వెంటనే ఎల్ఆర్‌యస్ ప్రక్రియ పూర్తి చేసుకుని ప్రొసీడింగ్స్ పొందాలని కమిషనర్ సూచించారు.



చల్లా ఓబులేసు,కమిషనర్ - కర్నూలు నగరపాలక సంస్థ.



కే. సత్యనారాయణ, సాయిభగీచ వెంచర్, లక్ష్మీపురం



ఏ.సాయినాథ్ ఆదిత్య నగర్ వెంచర్,

**ఎల్ఆర్‌యస్ మేళా.. భళా భళా :** గత కొన్ని ఏళ్లుగా ఎల్ఆర్‌యస్ కోసం ఎదురుచూస్తున్నాం. రాకరాక ఈ పథకం వచ్చింది. దరఖాస్తు చేసుకున్నప్పటికీ ఎల్‌టిపి, అధికారుల మధ్య సమన్వయం లేక ప్రక్రియ పూర్తి కాలేదు. మేళాలో అందరూ ఒకేచోట అందుబాటులో ఉండటంతో అక్కడికక్కడే ప్రొసీడింగ్స్ అందజేశారు.

**కే. సత్యనారాయణ, సాయిభగీచ వెంచర్, లక్ష్మీపురం**

**కమిషనర్‌కు ధన్యవాదాలు :** తాను ఎల్ఆర్‌యస్ పథకానికి దరఖాస్తు చేసుకుని ఆరు నెలలు దాటిందన్నారు. అధికారులు, ఎల్‌టిపిల మధ్య సమన్వయం లేకపోవడంతో తమకు తెలియకే నెలల తరబడి కాలయాపన జరిగిందన్నారు. ఎల్ఆర్‌యస్ మేళా వల్ల ఒక్కరోజులోనే తమ సమస్య పరిష్కారమైందని, కమిషనర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

**ఏ.సాయినాథ్ఆదిత్య నగర్ వెంచర్,**

# ప్రభుత్వ సేవలను చివరి మైలు వరకు చేరవేస్తున్నాం

**"మన మిత్ర" సేవలపై గ్రామాల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు**

**సర్వీస్ రిక్వెస్ట్‌ల సంఖ్య గణనీయంగా పెరిగింది**


**నంద్యాల జిల్లాకు కీలక పోస్టుల భర్తీ కోరిన జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి**



నంద్యాల, మే 08 (శ్రీచక్ర): ప్రభుత్వం అందిస్తున్న సేవలను ప్రజలకు మరింత చేరువ చేస్తూ, చివరి మైలు వరకు సమర్థవంతంగా అందించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు నివేదించారు. శుక్రవారం రాష్ట్ర సచివాలయంలోని 5వ బ్లాక్‌లో ముఖ్యమంత్రి అధ్యక్షతన నిర్వహించిన 7వ జిల్లా కలెక్టర్ల సమావేశంలో కలెక్టర్ జిల్లాలో అమలవుతున్న పలు కార్యక్రమాల పురోగతిని వివరించారు.ప్రస్తుతం "స్వర్ణ గ్రామం - స్వర్ణ వార్డు" కార్యక్రమం ద్వారా అందుబాటులో ఉన్న ఆన్‌లైన్ సేవలను ప్రజలు విస్తృతంగా వినియోగిస్తున్నారని కలెక్టర్ తెలిపారు. "మన మిత్ర" ద్వారా అందిస్తున్న సేవలపై గ్రామస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించేందుకు అధికారులు ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ఈ చర్యల వల్ల చిన్నచిన్న పనుల కోసం ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం తగ్గి, గ్రామ స్థాయిలోనే సేవలు పొందుతున్నారని వివరించారు. సేవల వినియోగం పెరగడంతో సర్వీస్ రిక్వెస్ట్‌ల సంఖ్య కూడా గణనీయంగా పెరిగిందన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాలను ఆధునిక సౌకర్యాలతో, క్రమబద్ధతతో మరియు పరిశుభ్రతతో నిర్వహించాలని జిల్లా కలెక్టర్లకు సూచించారు. పాత విధానాలకు బదులుగా సాంకేతికత ఆధారిత పరిపాలనను మరింత బలోపేతం చేయాలన్నారు. నంద్యాల, కర్నూలు జిల్లాల్లో ఐఆర్‌యూపీ (ఎఖీజఖ)ప్రాజెక్టులు అమలులో ఉన్నప్పటికీ, నెడ్క్యాప్ పీడీ పోస్టులు లేకపోవడం వల్ల భూముల అప్పగింత ప్రక్రియలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని కలెక్టర్ రాజకుమారి సీఎం దృష్టికి తీసుకువచ్చారు. ప్రస్తుతం ఈ ప్రక్రియ కోసం అనంతవురం పీడీ కార్యాలయంపై ఆధారపడాల్సి వస్తోందన్నారు. అదేవిధంగా పర్యాటక ప్రాధాన్యత కలిగిన నంద్యాల జిల్లాలో డిస్ట్రిక్ట్ టూరిజం ఆఫీసర్ (ఋూ) పోస్టు లేకపోవడం వల్ల పరిపాలనా ఇబ్బందులు తలెత్తుతున్నాయని తెలిపారు. కొత్త జిల్లాల్లో కీలక పోస్టుల భర్తీకి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి, ఇవి అత్యంత కీలకమైన పోస్టులని అంగీకరిస్తూ, ఆర్థిక అంశాలను పరిగణనలోకి తీసుకుని తగిన చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. బనగానపల్లెలో గృహ నిర్మాణాలకు సంబంధించిన లేఅవుట్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఇంకా పూర్తి కాలేదని, ఇందుకు సీసీఎల్‌ఏ అనుమతులు అవసరమని కలెక్టర్ వివరించారు. అలాగే "హౌసింగ్ ఫర్ ఆల్" పోర్టల్ లో పాత లబ్ధిదారుల వివరాలు కొనసాగుతుండటంతో కొత్త దరఖాస్తుల సమయంలో సాంకేతిక సమస్యలు ఎదురవుతున్నాయని తెలిపారు. గతంలో కేటాయించిన కొన్ని ఇళ్ల స్థలాలకు సంబంధించి కోర్టు కేసులు పెండింగ్‌లో ఉండటంతో పట్టాల పంపిణీ ఆలస్యమవుతోందని పేర్కొన్నారు. అదేవిధంగా 2014-19 మధ్య మంజూరైన ఎన్టీఆర్ హౌసింగ్ పథకానికి సంబంధించిన బిల్లులు కూడా పెద్ద ఎత్తున పెండింగ్‌లో ఉన్నాయని సీఎం దృష్టికి కలెక్టర్ తీసుకువచ్చారు. ఈ సమస్యలపై స్పందించిన ముఖ్యమంత్రి, గృహ నిర్మాణాలకు సంబంధించిన ప్రస్తుత పరిస్థితులు, అవసరాలు మరియు సమస్యలను సమగ్రంగా వివరించి సీసీఎల్‌ఏకు ఈ-ఫైల్ పంపించాలని అధికారులను ఆదేశించారు. ఫైల్ అందిన వెంటనే తగిన ఆదేశాలు జారీ చేసి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## విద్యార్థులు,యువత పినాక ఉచిత శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని కరపత్రాలను ఆవిష్కరించిన టౌన్ సిఐ.కంబగిరి రాముడు,

ఎమ్మిగనూరు, మే,8(శ్రీ చక్ర):-పినాక ఉచిత శిక్షణ తరగతుల కరపత్రాలను ఎమ్మిగనూరు టౌన్ సీ.ఐ కంబగిరి రాముడు,రూరల్ ఎస్.ఐ శ్రీనివాసులు,డిప్యూటీ తహసీల్దార్ వీరేంద్రగౌడు చేతుల మీదుగా ఆవిష్కరించారు.పినాక ప్రజా సాధికార ట్రస్టు మరియు విశాఖపట్నం ఇన్కమ్ టాక్స్ కమిషనర్ బి.యాదగిరి,అమిలియో హాస్పిటల్ అధినేత డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ ఆధ్వర్యంలో కర్నూలు నగరంలోని శ్రీలక్ష్మీ హైస్కూల్ లో ఈ నెల 11వ తేదీ నుండి మొదలయ్యే స్పోకెన్ ఇంగ్లీష్, ఇంటర్వ్యూ స్కిల్స్,పర్సనాలిటీ డెవలప్మెంట్,బ్యాంకింగ్,గ్రూప్స్,సివిల్స్ గైడెన్స్ ఉచిత శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మిగనూరు టౌన్ సీ.ఐ కంబగిరి రాముడు,రూరల్ ఎస్.ఐ శ్రీనివాసులు,డిప్యూటీ తహసీల్దార్ వీరేంద్రగౌడు నిరుద్యోగ యువకులను కోరారు.ఎమ్మిగనూరులోని స్థానిక సీ.ఐ కార్యాలయం మరియు తహసీల్దార్ కార్యాలయాలలో రాయలసీమ విద్యార్థి పోరాట సమితి రాష్ట్ర సహాయ కార్యదర్శి జీ. నల్లారెడ్డి,మదాసిమదారి కురువ సంఘం రాష్ట్ర నాయకులు మల్లప్ప అధ్యక్షతన పినాక ఉచిత శిక్షణ తరగతుల కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూగత 13సంవత్సరాలుగా రాయలసీమ జిల్లాల్లో పినాక ప్రజా సాధికార ట్రస్టు ఆధ్వర్యంలో జరుగుతున్న ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్, ఇంటర్వ్యూ స్కిల్స్, పర్సనాలిటీ డెవలప్మెంట్, గ్రూప్స్, సివిల్స్ గైడెన్స్ కోర్సును ఈ సంవత్సరం కర్నూలు నగరంలోని మున్సిపల్ ఆఫీస్ వద్ద ఎన్,ఆర్ పేటలో గల శ్రీలక్ష్మీ హైస్కూల్ లో నిర్వహిస్తున్నారని విద్యార్థులకు ఉచితంగా కోర్సుతో పాటు ఉచితంగా కోర్స్ మెటీరియల్, మధ్యాహ్నం ఉచిత భోజన సదుపాయం, అమ్మాయిలకు ఉచిత హాస్టల్ వసతి ఏర్పాటు చేస్తున్నారని అడ్మీషన్ల కోసం రాయలసీమ విద్యార్థి పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు,కోర్స్ డైరెక్టర్ రాయలసీమ రవికుమార్ సెల్:9177764147 ,96409 69891 నెంబర్లను సంప్రదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో శివన్న,రాముడు,మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# రేషన్ దుకాణాల్లో తనిఖీలు చేపట్టిన తహసిల్దార్ కటారి



జయ జయరావుకోట :మే 8 (శ్రీ చక్ర):కోట మండల పరిధిలోని పలు రేషన్ దుకాణాల్లో కోటతాహసిల్దార్ కటారి.జయ జయ రావు ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పలు దుకాణాల షాపుల్లో నిర్వహించే విధానాన్ని శ్యామసుందరపురంగ్రామంలో క్షుణ్ణంగా పరిశీలించారు.రేషన్ షాపులకు ఎంత స్టాక్ వచ్చిందని,రేషన్ దారులకు అందించే విధానంలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని రేషన్ దుకాణదారులకు తెలియజేశారు. అంతేకాకుండా రేషన్ డీలర్ షిప్, ఆథరైజేషన్,స్టాక్ పొజిషన్ పంపిణీకి సంబంధించిన రికార్డులను పరిశీలించారు. లబ్ధిదారులకు బియ్యం సకాలంలో అందేలా చెప్పారు.


# బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇద్దరు జడ్జీలకు స్వాగతం





రామచంద్రపురం,మే8( శ్రీచక్ర) రామచంద్రపురం 13వ అదనపు జిల్లా, సెషన్స్ కోర్టు జడ్జిగా బి హెచ్ వి లక్ష్మి కుమారి, సీనియర్ సివిల్ జడ్జి కోర్టు జడ్జిగా బాధ్యతలు చేపట్టిన ఎమ్.వెంకటేశ్వరరావు లకు రామచంద్రపురం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కోటిపల్లి లోవరాజు ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. ఈ మేరకు శుక్రవారం ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి నిజాం శారద, అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ వి. నాగేశ్వరరావు నాయక్, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ కే. తిరుమలరావు, ఏపీపీ రామ తులసి బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నీలం మధుసూదన్ రావు, వైస్ ప్రెసిడెంట్ బి. తారకేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు సీనియర్ న్యాయవాదులు, జూనియర్ న్యాయవాదులు, మహిళా న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ నేత సయ్యద్ సుభానిని కుటుంబ సభ్యులను ఆశీర్వదించిన సయ్యద్ గౌస్ మోహిద్దీన్ .



మార్కాపురం మే 8 ( శ్రీ చక్ర)మార్కాపురం తర్లుపాడు మండల పరిధిలోని తుమ్మలచెరువు గ్రామం నందు తర్లుపాడు మండలం వైసిపి మైనార్టీ అధ్యక్షుడు సయ్యద్ సుభాని కుమారుడి హాకీక కార్యక్రమం గురువారం నాడు అంగరంగ వైభవం గా జరిగింది.ఈ కార్యక్రమానికి వైసీపీ మైనార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ గౌస్ మోహిద్దీన్ హాజరై శుభాకాంక్షలు తెలిపారు..ఈ నేపథ్యంలో వైసిపి మైనార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ గౌస్ మోహిద్దీన్ మాట్లాడుతూ సుభాని కుమారుడు నిండు నూరేళ్లు విరజిల్లి,సకల శుభాలు.కలగాలని.అభిల సించారు. ఈ కార్యక్రమంలో వైసిపి.సోషల్.మీడియా.నాయకులు షేక్ అయూబ్, షేక్ బాజీ ఇతర వైసీపీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్ లో సీట్లు సాధించిన శివరాంపురం స్కూల్ విద్యార్థులు

మార్కాపురం. మే 8 (శ్రీ చక్ర) మార్కాపురం మండల పరిధిలోని శివరాంపురం గ్రామంలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు మిట్టమీదిపల్లె మోడల్ స్కూల్ లో సీట్లు సాధించారని ప్రధానోపాధ్యాయురాలు పద్మాబాయి శుక్రవారం న ఒక ప్రకటనలో తెలిపారు..ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు పద్మా బాయి మాట్లాడుతూ మోడల్ స్కూల్ నందు ఆరవ తరగతి ఎంట్రన్స్ పరీక్షలు రాసిన ముగ్గురు విద్యార్థులు సీట్లు సాధించడం పాఠశాలకు గర్వకారణం అని తెలిపారు..సీట్లు సాధించిన తేలూరి లక్ష్మి సౌజన్య,కాసు హేమ అను శ్రీ రెడ్డి,కాలంగి వెంకట కృష్ణప్ప రాజు లను ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు లక్ష్మి శైలజ తదితరులు పాల్గొన్నారు



# మంత్రి సుభాష్ ప్రేరణతో సేవా కార్యక్రమాల్లో నిమగ్నం

## జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి సలాది వీరబాబు పల్లిపాలెంలో మూలారెడ్డి జయంతి వేడుకలు బిజెపి శ్రేణులు ఆధ్వర్యంలో వస్త్రాలు పంపిణీ

కాజులూరు, మే 8 (శ్రీచక్ర) ప్రజాసేవ చేయడమే పరమార్ధంగా భావించాలని రాజకీయ నాయకులకు కొత్త భాష్యం తెలిపిన చేయడమే స్థానిక ఎమ్మెల్యే, కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ప్రేరణతో పలు సేవా కార్యక్రమాల్లో బిజెపి పార్టీ తరపున నిమగ్నమవుతున్నామని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి సలాది వీరబాబు అన్నారు. ఈ మేరకు శుక్రవారం కాజులూరు మండలం పల్లిపాలెం గ్రామంలో భారతీయ జనతా పార్టీ కాజులూరు మండల శాఖ ఆధ్వర్యంలో దివంగత నల్లమిల్లి మూలారెడ్డి జయంతి పురస్కరించుకుని బిజెపి ఆధ్వర్యంలో కూటమి నాయకులతో కలిసి సేవా కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమానికి మండల బిజెపి అధ్యక్షులు పుణ్యవంతులు శివాజీ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిలుగా పల్లెపాలెం గ్రామ టిడిపి అధ్యక్షులు బి. ఆదినారాయణ ,కోనూ జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి సలాది వీరబాబు హాజరయ్యారు, ఈ కార్యక్రమంలో మహిళలకు చీరలు





రవికలు, పురుషులకు పంచెలు కండువాలు వితరణ చేశారు, సేవ ద్వారా ప్రతి కార్యకర్త ప్రజలకి చేరువై తమ తమ పార్టీల్ని బలోపేతం చేసుకోవాలని ఈ సందర్భంగా కూటమి నాయకులు అభిప్రాయపడ్డారు, ముఖ్య అతిథి సలాది వీరబాబు మాట్లాడుతూ ప్రజాసేవ చేయడమే పరమార్ధంగా భావించాలని రాజకీయ నాయకులకు కొత్త భాష్యం తెలిపిన తమ స్థానిక శాసనసభ్యులు కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ప్రేరణ వల్లే ఇలాంటి సేవా కార్యక్రమంలో నిమగ్ననమవుతున్నామని అన్నారు, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, మూలారెడ్డి ఆయన నియోజకవర్గంలో ప్రజలకు అనేక సేవలను అందించారని, అలాంటి వారి స్ఫూర్తిని కొనసాగిస్తూ సేవా కార్యక్రమాలు చేయడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు, ప్రజలకు సేవ చేయడానికే రామచంద్రపురం నియోజవర్గంలో కూటమి నాయకులందరూ పనిచేస్తున్నారని ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు రాయపు రెడ్డి భైరవమూర్తి, సొసైటీ డైరెక్టర్ కోటి నాగేశ్వరరావు, తాతపూడి గోపాలరావు, కాలా నరసింహమూర్తి, కాదా బుజ్జి, మండల ప్రధాన కార్యదర్శిలు నిమ్మన రాజేష్, వాసంశెట్టి రామకృష్ణ, ఓబీసీ మోర్చా అధ్యక్షులు జక్కా శ్రీనివాసరావు అధిక సంఖ్యలో కూటమి నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

# పేరు కే మార్కాపురం జిల్లా అభివృద్ధి శూన్యం

## ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ సైదా వెల్లడి

మార్కాపురం మే 8 ( శ్రీ చక్ర)మార్కాపురం నూతన జిల్లా ఏర్పడి ఐదు మాసాలు పూర్తికావస్తున్న జిల్లాకు కావలసిన మౌలిక సదుపాయాలు కల్పన నేటి వరకు జరగలేదని, వివిధ శాఖల కార్యాలయాలు కూడా ఏర్పాటు కాలేదని, శాంతి భద్రతను కాపాడవలసిన జిల్లా ఎస్పీ నీ ఇప్పటికీ నియమించలేదు మార్కాపూర్ జిల్లాలోని అనేక ప్రాంతాల్లో రెవిన్యూ శాఖలో అనేక ఖాళీలు భర్తీ చేయవలసి ఉందని అలాగే విద్య, వైద్యం, పంచాయతీ రాజ్ శాఖలో కూడా ఇన్చార్జి పాలల్లో నడుస్తున్నాయని” పేరుకే మార్కాపూర్ జిల్లా అని అంతా డొల్లని “నేడు మార్కాపూర్ ప్రెస్ క్లబ్ లో జరిగిన పాత్రికేయుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు షేక్ సైదా అన్నారు. మార్కాపురం జిల్లా సాధన కోసం 65 రోజులు పాటు సుదీర్ఘంగా సాగిన ఉద్యమంతో అన్ని రాజకీయ పక్షాలు ప్రజా సంఘాల నాయకత్వంలో జరిగిన ఉద్యమ ఫలితంగా జిల్లాని సాధించుకున్నామని అయితే! జిల్లా సాధించుకున్నాం అనే ఆనందం ఇప్పుడు మార్కాపూర్ ప్రాంతంలో జరుగుతున్న భూకబ్జాలు, ల్యాండ్ మాఫియా, మైనింగ్ మాఫియా, రేషన్ మాఫియా, లిక్కర్ మాఫియా చూసి ఆనందం కాస్త ఆవిరి అయిపోతుంది అని షేక్ సైదా అన్నారు. ప్రతి సోమవారం జరిగే జిల్లా కలెక్టర్ గ్రీవెన్స్ మార్కాపురం పట్టణానికి 5 కిలోమీటర్ల దూరంగా ఉన్న.జిల్లా.కలెక్టరేట్ .కార్యాలయంలో కాకుండా మార్కాపురం ఆర్డీవో కార్యాలయంలో ఏర్పాటు చేయమని కలెక్టర్ ని కలిసి కాంగ్రెస్ ప్రతి బృందం విన్నవించి మూడు వారాలు.కావస్తున్న.ఇప్పటికీ.ఆ.దిశగా.ప్రయత్నించకపోవడం బాధాకరమని ప్రజల సంక్షేమాన్ని కోరుకునే ప్రభుత్వం అయితే వెంటనే ఆ విధంగా చర్యలు చేపట్టాలని, అధికారులు జిల్లా కలెక్టర్ గారు ప్రజల, అర్జీదారుల ప్రయోజనం కలిగే విధంగా ఆర్డీవో కార్యాలయంలో ఏర్పాటు చేయాలని సైదా కోరారు. అలాగే ప్రభుత్వ భూములు పేద ప్రజల ప్రవేట్ భూములు కబ్జాకు గురి కాకుండా, కొండలను పిండి చేసి గ్రావిల్ను తరలించకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని సైదా డిమాండ్ చేశారు. అలాగే వెలిగొండ ప్రాజెక్టు సత్వర నిర్మాణానికి నిధులు కేటాయించాలని,వట్టి మాటలతో వెలుగొండ ప్రాజెక్టు పూర్తి కాదని నాలుగువేల కోట్ల రూపాయలు ఖర్చు పెడితే తప్ప ప్రాజెక్టు పూర్తి కాదని నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ ఇవ్వగలరని సైదా అన్నారు జూన్ కి వెలుగొండ ప్రాజెక్ట్ ని పూర్తి చేస్తాం అన్న చంద్రబాబు మాటమీద నిలబడాలని ఇంకా కేవలం నెల మాత్రమే ఉ ందని ఈ నెల కాలంలో ప్రాజెక్టు పూర్తయ్యేది ఎప్పుడు అని సైదా రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. చంద్రబాబు



నాయుడు 30 సంవత్సరాల నుంచి ఇదే మాట చెప్పి పశ్చిమ ప్రాంత ప్రజల ను మోసం చేస్తున్నారని సైదా తీవ్రంగా విమర్శించారు. ఎలుగొండ ప్రాజెక్టుకు నిధులు కేటాయించి ప్రాజెక్టు వెంటనే నిర్మాణం చేపట్టకపోతే ఏపీసీసీ చీఫ్ శ్రీమతి వైఎస్ షర్మిల రెడ్డి గారితో కలిసి మార్కాపూర్ కేంద్రంగా పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని సైదా అన్నారు. ఈ పాత్రికేయులు సమావేశంలో జిల్లా మైనార్టీ డిపార్ట్మెంట్ చైర్మన్ షేక్.మహబూబ్.వలి,మార్కాపురం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షేక్ ఇమ్రాన్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు షేక్ రెహనాబాను, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ ఉపాధ్యక్షులు సామ్యూల్, జిల్లా కిసాన్ కాంగ్రెస్ నాయకులు గోపాల్ రెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ కన్వీనర్ షేక్ అల్తాఫ్ బాషా, సుభాని, తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని నరేంద్ర మోదీ పాలన ప్రపంచానికి ఆదర్శం

## బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి

మార్కాపురం మే 8 (శ్రీ చక్ర)మార్కాపురం త్రిపురాంతకం:గత 12 ఏళ్లుగా ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారి నాయకత్వంలో దేశంలో అమలవుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలే నేడు దేశవ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ విజయాలకు ప్రధాన కారణమని బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం మార్కాపురం జిల్లా యర్రగొండపాలెం నియోజకవర్గంలోని త్రిపురాంతకం మండలంలో పర్యటించిన ఆయన.. తొలుత ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ త్రిపురాంతకేశ్వర స్వామి వారిని, శ్రీమత్ బాలా త్రిపుర సుందరీ దేవి అమ్మవారిని బీజేపీ నాయకులతో కలిసి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పట్టణంలోని వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయ సమీపంలో ఉన్న బీజేపీ కార్యాలయంలో పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతం, గ్రామ స్థాయిలో పార్టీ కార్యక్రమాల నిర్వహణ తదితర అంశాలపై నాయకులతో చర్చించారు.



తదుపరి మీడియాతో మాట్లాడిన డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి.. ప్రధాని నరేంద్ర మోదీ తన ఆదర్శవంతమైన పాలనతో ప్రపంచ దేశాల దృష్టిని ఆకర్షించి విశ్వగురుగా అవతరించారని కొనియాడారు.. స్వతంత్ర భారత చరిత్రలో తొలిసారిగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు నేరుగా ప్రతి పేద కుటుంబానికి చేరుతున్నాయని అన్నారు. వికసిత భారత్, అంత్యోదయ లక్ష్యాల సాధన దిశగా మోదీ ప్రభుత్వం పేదలు, రైతులు, మహిళలు, యువత కోసం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తున్నాయని పేర్కొన్నారు. అలాగే రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తోందని, మార్కాపురం జిల్లా అభివృద్ధికి ప్రభుత్వం పూర్తిస్థాయిలో కట్టుబడి ఉందని చెప్పారు. ముఖ్యంగా వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేయడం, జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి చేయడం కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ మరియు కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించి అభివృద్ధికి ప్రజలు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ నాయకులు సముద్రాల మల్లికార్జున, సముద్రాల మణి, పిచ్చయ్య, మద్దెల లక్ష్మీ, గురునాథం, గోళ్ల సతీశ్, రమణారెడ్డి, అంకారావు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల రక్షణే పోలీసుల ధ్యేయంబాల్య వివాహాలు అరికట్టాలి: రూరల్ సీఐ పులి శేఖర్ గౌడ్

పత్తికొండ మే8 :మహి ళల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ పోలీసుశాఖ నిరంతరం పనిచేస్తోం దని పత్తికొండ రూరల్ సీఐ పులి శేఖర్ గౌడ్ తెలిపారు.మహిళలు,బాలికలపై జరిగే వేధింపులు,దాడులు,బాల్య వివాహాల వంటి సామాజిక సమస్యలను అ రికట్టేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో ముందుకు రావాలని రూరల్ సీఐ .పిలు పునిచ్చారు.శుక్రవారం జొన్నగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోనిర్వహిం చిన అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా హాజరైన పత్తికొండ రూరల్ సీఐ.పులిశేఖర్ గౌడ్ మాట్లాడుతూ,బా ల్య వివాహాలు బాలికల భవిష్యత్తును నాశనం చేస్తాయని చిన్న వయస్సులో వివాహాలు జరగడం వల్ల బాలికల విద్య మధ్యలోనే ఆగిపోవడంతో పాటు ఆరో గ్య సమస్యలు కూడా తలెత్తే ప్రమాదం ఉ ంటుందని వివరించారు.సమాజ అ భివృద్ధికి మహిళల విద్య,భద్రత ఎంతో అవసరమని చెప్పారు.కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాలు మహిళల రక్షణ కోసం ఎన్నో చ ట్టాలు తీసుకొచ్చిందని,వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలనిసూచిం చారు.మహిళలపై వేధింపులు,అను మానాస్పద ఘటనలు,బాల్య వివాహాల సమాచారం తెలిసిన వెంటనే పోలీసుల కు సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చా రు.ప్రస్తుతం సోషల్ మీడియా



ద్వారా యువత తప్పుదారి పట్టే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, తల్లిదండ్రులు తమ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూ చించారు. బాలికలు ధైర్యంగా ముందు కు రావాలని,ఎలాంటి సమస్య వచ్చినా పోలీసు శాఖ అండగా ఉంటుందని తెలి పారు.మహిళల రక్షణే పోలీసుల ప్రధా న ధ్యేయమని స్పష్టం చేశారు.గ్రామాల్లో ప్రజల్లో చట్టాలపై అవగాహన పెంచేందు కు పోలీసులు తరచూ అవగాహన సద స్సులు నిర్వహిస్తున్నారని చెప్పారు. బాల్య వివాహాలను అరికట్టేందుకు గ్రామ పెద్దలు,ఉపాధ్యాయులు,అంగన్‌వాడీ సిబ్బంది,మహిళా సంఘాలు కలిసి పని చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జొన్నగిరి ఎస్సై ఎన్.సి.మల్లికార్జున, ఏ టీఎం రాధాకృష్ణ ,ఐసిడిఎస్ సూపర్వైజర్ అంబికా,టిడిపి నాయకులు మిద్దె వెంకటేష్ యాదవ్,మిద్దె రవియాదవ్ . సంఘాల బాలన్న ,సంఘాల కృష్ణ, హో టల్ మల్లీ,పోలీసు సిబ్బంది,గ్రామ పెద్ద లు,మహిళా సంఘాల సభ్యులు, విద్యా ర్థులు పాల్గొన్నారు.

# చంద్రబాబు సరికొత్త ప్లాన్



విజయవాడ, మే 8, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు యువతరానికి ఇచ్చిన ప్రాధాన్యతను సీనియర్ నేతలకు కూడా ఇవ్వాల్సి ఉంటుంది. లేకుంటే భవిష్యత్ లో రాజకీయ పరమైన ఇబ్బందులు తలెత్తే అవకాశాలున్నాయి. ఇప్పటికే తెలుగుదేశం పార్టీలో సీనియర్లు పదవులు లేక.. ప్రాధాన్యత లభించక తమలో తాము అసహనాన్ని అణుచుకుంటున్నారు. చంద్రబాబు మాత్రం సీనియారిటీతో సంబంధం లేకుండా పనితీరుతోనే పదవులు లభిస్తాయని నిర్మొహమాటంగా చెప్పేశారు. దీంతో సీనియారిటీ, లాయల్టీ కంటే తెలుగుదేశం పార్టీలో హైకమాండ్ అడుగులకు మడుగులొత్తేవారికే పదవులు వస్తాయన్న అభిప్రాయం బలంగా కనిపిస్తుంది. చంద్రబాబు నాయుడు నాలుగు సార్లు ముఖ్యమంత్రి అయ్యారన్నా, తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిందన్నా.. కేవలం ఆయన ఒక్కరివల్లనే కాదన్న విషయాన్ని ఇప్పుడు విస్మరించడం సరికాదంటున్నారు. పదవులు ఇవ్వకపోగా, తగిన గౌరవం ఇవ్వకపోతే సీనియర్ నేతల్లోనూ పార్టీ పట్ల అంకిత భావం దెబ్బతింటుందన్న భావన ఎక్కువగా వినపడుతుంది. అయినా ప్రస్తుత పరిస్థితుల్లో చంద్రబాబు లెక్క చేసే పరిస్థితుల్లో లేరు. తనకు పవన్ కళ్యాణ్, బీజేపీ మద్దతు ఉంటే గెలుస్తామన్న నమ్మకంతోనే ఆయన లోకేశ్ టీంకు ప్రాధాన్యత ఇస్తున్నారు. ఇప్పటికే గుర్తుగా ఉన్న కొందరు నేతలు మాత్రం పదవులు తమకు దక్కుతాయన్న ఆశతో ఉన్నారు. కానీ వారికి పదవులు లభిస్తాయన్న ఆశలు రోజురోజుకూ అడుగంటిపోతుండటంతో పార్టీకి ప్రయోజనం చేయకపోయినా.. నష్టం చేయడం పెద్ద పనికాదన్న విషయం సోషల్ మీడియాలో చర్చ జరుగుతుంది. అభివృద్ధి, సంక్షేమం సమపాళ్లలో తమ పాలనలో ఉందంటున్న చంద్రబాబు పదవుల విషయంలోనూ సీనియర్లు, జూనియర్లను సమంగా చూడాలని కొందరు కోరుతున్నారు. పార్టీకి ఇంతకాలం వారి సేవలను విస్మరిస్తే రానున్న కాలంలో టీడీపీ పట్ల అంకిత భావంతో పనిచేసే వారు కనిపించరన్న కామెంట్స్ ఎక్కువగా వినిపిస్తున్నాయి. చంద్రబాబు ఇటువంటి నిర్ణయాలు ఎప్పుడూ తీసుకోలేదని, ఈసారి మాత్రం ఆయనలో మార్పు స్పష్టంగా కనిపిస్తుందని ఒక సీనియర్ నేత ఆవేదన పార్టీలో ఉన్న పరిస్థితికి అద్దం పడుతుంది. చంద్రబాబు ఇప్పటికైనా జాగ్రత్త పడకుంటే... రానున్న కాలంలో భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు.

# టాప్ ప్లేస్‌లో బీసీ సంక్షేమ శాఖ..

## పవన్ కళ్యాణ్ శాఖకు చివరి స్థానం..!

విజయవాడ, మే 8,ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన కలెక్టర్ల సదస్సులో రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల పనితీరుకు సంబంధించి కీలక ర్యాంకులను ప్రకటించారు. కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ ఆధారంగా ప్రభుత్వం ఈ ర్యాంకులను కేటాయించింది. మొత్తం 100 పాయింట్లకు గానూ 100 పాయింట్లు సాధించి బీసీ సంక్షేమ శాఖ రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలవగా, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పర్యవేక్షణలోని అటవీ మరియు పర్యావరణ శాఖ కేవలం 67 పాయింట్లతో చిట్టచివరి స్థానానికి పరిమితమైంది.ప్రభుత్వ శాఖల పనితీరును విశ్లేషించేందుకు ఈసారి 'ంఃఅఆ' గ్రేడింగ్ విధానాన్ని అమలు చేశారు. ఇందులో మెరుగైన ప్రదర్శన కనబరిచిన శాఖలకు 'ం' గ్రేడ్ కేటాయించగా, వెనుకబడిన శాఖలకు తక్కువ గ్రేడులు ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 18 శాఖలు 90 శాతానికి పైగా పాయింట్లు సాధించి ఉత్తమ పనితీరు కనబరిచినట్లు నివేదిక వెల్లడించింది. అయితే, పర్యావరణం మరియు అటవీ శాఖ తక్కువ పాయింట్లు సాధించడం చర్చనీయాంశంగా మారింది. ప్రజలకు సేవలందించడంలో పారదర్శకత, వేగం మరియు జవాబుదారీతనం ప్రాతిపదికగా ఈ గణాంకాలను సిద్ధం చేశారు.ప్రజల సంతృప్తి స్థాయిని పెంచడమే లక్ష్యంగా శాఖల వారీగా ఈ సమీక్ష నిర్వహించినట్లు ప్రభుత్వం తెలిపింది. వెనుకబడిన శాఖలు తమ పనితీరును మెరుగుపరుచుకోవాలని, 90 శాతం కంటే ఎక్కువ ప్రజా సంతృప్తిని సాధించాలని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. గతంలో పంచాయతీ రాజ్ వంటి శాఖల్లో పవన్ కళ్యాణ్ తనదైన ముద్ర వేసినప్పటికీ, అటవీ శాఖలో ఆశించిన స్థాయిలో లక్ష్యాలను చేరుకోవడంలో ఆ శాఖ వెనుకబడినట్లు ఈ ర్యాంకులు సూచిస్తున్నాయి. రానున్న రోజుల్లో ఈ లోపాలను సరిదిద్ది శాఖను పరుగులు పెట్టించాల్సిన బాధ్యత అధికారులపై ఉంది.

# కేంద్ర కేబినెట్ లో మార్పులు

విజయవాడ, మే 8,ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు వచ్చాయి. భారతీయ జనతా పార్టీకి అనుకూల ఫలితాలు ఇవి. పశ్చిమ బెంగాల్ చేజిక్కడం.. అస్సాంలో రెండోసారి అధికారంలోకి రావడం భారతీయ జనతా పార్టీ దూకుడు అప్రతిహాసంగా కొనసాగుతోంది. మరోవైపు పుదుచ్చేరిలో సైతం తిరిగి ఎన్ డి ఏ గెలుపొందడం ఆ పార్టీకి మరింత ఊపు తెచ్చింది. మరోవైపు కేరళలో మూడు అసెంబ్లీ స్థానాలతో ఉనికి చాటుకుంది. తమిళనాడులో ఆ పార్టీ గెలవకపోయినా అస్తవ్యస్త వాతావరణం తనకు అనుకూలంగా మార్చుకునే పనిలో ఉంది బిజెపి. అయితే ఇదే ఊపుతో మిగతా రాష్ట్రాలపై దృష్టి పెట్టాలని చూస్తోంది భారతీయ జనతా పార్టీ. ఇప్పటికే 29 రాష్ట్రాలకు గాను.. 20 రాష్ట్రాల్లో బిజెపి అధికారంలో ఉంది. అందుకే మిగతా రాష్ట్రాలపై ఫుల్ ఫోకస్ పెడుతోంది. అందులో భాగంగా కేంద్ర క్యాబినెట్ విస్తరణ చేపట్టి.. అన్ని రాష్ట్రాలకు సమప్రాధాన్యం ఇవ్వాలని చూస్తోంది. ఏపీ నుంచి ఇద్దరికీ మంత్రి పదవులు ఖాయమన్న టాక్ నడుస్తోంది.ప్రస్తుతం ఏపీ నుంచి కేంద్ర మంత్రివర్గంలో ముగ్గురు ఉన్నారు. క్యాబినెట్ హోదాలో కింజరాపు రామ్మోహన్ నాయుడు ఉన్నారు. స్వతంత్ర హోదాలో గుంటూరు ఎంపీ పెమ్మసాని చంద్రశేఖర్ ఉన్నారు. సహాయ మంత్రిగా బిజెపి ఎంపీ భూపతి రాజు శ్రీనివాస వర్మ కొనసాగుతున్నారు. ఎన్డీఏకు 21 మంది ఎంపీలు ఉండగా.. అందులో ముగ్గురికి కేంద్ర మంత్రి పదవులు ఉన్నాయి.. ఇంకా 18 మంది ఎంపీలు ఉన్నారు. అయితే ఇప్పుడు రెండు మంత్రి పదవులు ఇస్తే ఏ పార్టీకి కేటాయిస్తారు అనేది ప్రశ్నార్థకంగా మారింది. ఇప్పటికే టిడిపి తో పాటు బిజెపికి రాష్ట్రం నుంచి కేంద్ర మంత్రివర్గంలో ప్రాతినిధ్యం ఉంది. ఇప్పుడు లేనిది ఒక్క జనసేనకు మాత్రమే. ఈసారి కచ్చితంగా కేంద్రమంత్రివర్గంలోకి జనసేన వెళ్లడం ఖాయమని తెలుస్తోంది. ప్రస్తుతం జనసేనకు ఇద్దరు ఎంపీలు ఉన్నారు.

# ముగ్గురు సభ్యులతో ఉన్నత స్థాయి కమిటీ


తిరుమల, మే 8,తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో జరిగినట్లుగా భావిస్తున్న అవకతవకలపై ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం విచారణను మరింత వేగవంతం చేసింది. ఈ వ్యవహారంపై గతంలో మాజీ సీఎస్ దినేష్ కుమార్ సమర్పించిన ఏకసభ్య కమిటీ నివేదికను క్షుణ్ణంగా పరిశీలించేందుకు తాజాగా ఒక ఉన్నత స్థాయి కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. శ్రీవారి లడ్డూ ప్రసాదం కల్తీ వ్యవహారంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కీలక ముందడుగు వేసింది. ఈ వివాదంపై ఇప్పటికే విచారణ జరిపిన వన్ మెన్ కమిటీ సమర్పించిన నివేదికను లోతుగా విశ్లేషించేందుకు, తదుపరి చర్యల కోసం ముగ్గురు ఉన్నతాధికారులతో కూడిన హై లెవెల్ కమిటీ ని ఏర్పాటు చేస్తూ అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అక్రమాలను వెలికితీసి, దోషులపై కఠిన చర్యలు తీసుకునే దిశగా ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది.ప్రభుత్వం తాజాగా ఏర్పాటు చేసిన ఈ హై లెవెల్ కమిటీకి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఛైర్మన్‌గా వ్యవహరించనున్నారు. కమిటీలో సభ్యులుగా రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, రాష్ట్ర న్యాయ శాఖ కార్యదర్శి ఉంటారు. లడ్డూ తయారీలో వాడిన నెయ్యి నాణ్యత, టెండర్ల ప్రక్రియలో జరిగిన ఉల్లంఘనలపై ఏకసభ్య కమిషన్ ఛైర్మన్ దినేష్ కుమార్ ఇచ్చిన నివేదికలోని ముఖ్యాంశాలను ఈ కమిటీ క్షుణ్ణంగా పరిశీలిస్తుంది. ఈ కమిటీని ఏర్పాటు చేసిన ప్రభుత్వం, విచారణను వేగవంతం చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. కేవలం వారంలోకా సమగ్ర నివేదికను ప్రభుత్వానికి సమర్పించాలని ముఖ్యమంత్రి కార్యాలయం సూచించింది. వన్ మెన్ కమిటీ నివేదిక ఆధారంగా ఎవరెవరిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలి? ఏయే విభాగాల్లో లోపాలు జరిగాయి? భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఎలాంటి నిబంధనలు తీసుకురావాలి? అనే అంశాలపై ఈ ఉన్నత స్థాయి కమిటీ తన సిఫార్సులు చేయనుంది. భక్తుల మనోభావాలతో ముడిపడి ఉన్న అంశం కావడంతో, ఈ నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ ఉన్నత స్థాయి కమిటీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి , డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ , మరియు న్యాయ శాఖ కార్యదర్శి సభ్యులుగా వ్యవహరించనున్నారు. దినేష్ కుమార్ కమిటీ సేకరించిన ఆధారాలు, నెయ్యి సేకరణలో జరిగిన నిబంధనల ఉల్లంఘనలు, మరియు లడ్డూ నాణ్యత విషయంలో గతంలో జరిగిన పొరపాట్లపై ఈ కమిటీ లోతైన అధ్యయనం చేయనుంది. గత ప్రభుత్వ హయాంలో టీటీడీ బోర్డు తీసుకున్న నిర్ణయాలు, టెండర్ల ప్రక్రియలో జరిగిన లోపాలను ఈ కమిటీ నిశితంగా పరిశీలిస్తుందిదినేష్ కుమార్ నివేదికలోని సిఫార్సులను ఏ మేరకు అమలు చేయవచ్చు..? బాధ్యులపై ఎలాంటి చట్టపరమైన చర్యలు తీసుకోవాలి..? అనే అంశాలపై ఈ త్రిసభ్య కమిటీ ప్రభుత్వానికి తన నివేదికను సమర్పించనుంది. ఈ ప్రక్రియ ద్వారా తిరుమల పవిత్రతను కాపాడటంతో పాటు, దోషులను కఠినంగా శిక్షించాలని ప్రభుత్వం నిశ్చయించుకుంది. తిరుమల లడ్డూ ప్రసాదం తయారీలో వాడే ముడిపదార్థాల నాణ్యతను కాపాడటానికి శాశ్వత పరిష్కారాలను కూడా ఈ కమిటీ సూచించే అవకాశం ఉంది. ఈ హైలెవల్ కమిటీ ఇచ్చే నివేదిక ఆధారంగా ప్రభుత్వం మరిన్ని కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉండటంతో, ప్రస్తుతం ఈ కమిటీ నియామకం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.

# పార్ట్ టైం పాలిటిక్స్ లో జగన్

విజయవాడ, మే 8,రాజకీయాలు ఒక వృత్తి. ఒక పద్ధతి ప్రకారం చేస్తేనే దానికి ఒక గుర్తింపు ఉంటుంది. అధికారానికి చేరువ కాగలం. ప్రస్తుతం వివిధ రాష్ట్రాల్లో పొలిటికల్ ట్రెండ్స్ చూస్తుంటే ఎప్పటికప్పుడు మార్పులు కనిపిస్తున్నాయి. అయితే దానిని అందుకుంటేనే అనుకున్నది సాధించగలం. విజయ్ రెండు సంవత్సరాల క్రితం పార్టీని ఏర్పాటు చేశారు. అంతకంటే ముందే మరో సీనియర్ నటుడు కమల్ హాసన్ సైతం పార్టీని ఏర్పాటు చేశారు. అయితే విజయ్ అంత దూకుడుగా వ్యవహరించలేదు. సినిమాలను పక్కనపెట్టి రాజకీయాలపైనే పూర్తిగా దృష్టిపెట్టారు విజయ్. జీవన్మరణ సమస్య అన్నట్టు పోరాటం చేశారు. అనుకున్నది సాధించగలిగారు. పశ్చిమ బెంగాల్లో బిజెపి నేతలు చేసింది కూడా అదే. ఫుల్ టైం రాజకీయాలు చేసి అక్కడ సక్సెస్ అయ్యారు. అయితే ఏపీలో ప్రతిపక్షంలో ఉన్న జగన్మోహన్ రెడ్డి అందుకు విరుద్ధంగా ఉన్నారు. ఒకసారి అధికారం చేపట్టి దానికి దూరం అయ్యారు జగన్మోహన్ రెడ్డి. అయినా సరే ఫుల్ టైం పాలిటిక్స్ చేయడం లేదు. వీకెండ్ పాలిటిక్స్ కు పరిమితం అవుతున్నారు.2019 నుంచి 2024 మధ్య టిడిపి తో పాటు జనసేన విపక్షంలో ఉంది. ఆ సమయంలో చంద్రబాబు రాజకీయాలంటే ఒక ఊపిరిగా పనిచేశారు. లోకేష్ సైతం రాజకీయాలను ఒక వృత్తిగా భావించారు. పవన్ కళ్యాణ్ సైతం రోజువారి జరిగే పరిణామాలపై కూడా స్పందించేవారు. ఆ ముగ్గురితో పోల్చుకుంటే జగన్మోహన్ రెడ్డి ఇప్పుడు దేనిపై స్పందిస్తున్నారు. అలాంటి రాజకీయాలు చేస్తున్నారా? కనీసం ఏ అంశం పైన స్పందిస్తున్నారా? అంటే సమాధానం దొరకని పరిస్థితి. ఎంతవరకు తన పార్టీపై పగ తీర్చుకుంటున్నారు. ప్రతీకార కేసులు పెడుతున్నారు అని ఆరోపణలు చేస్తున్నారే తప్ప.. సమకాలిన అంశాలపై ఆయన స్పందించడం లేదు. జనాల్లోకి వచ్చి తిరగడం లేదు. జనాల సమస్యలను మరింత గట్టిగా అడగడం లేదు. బెంగళూరులో నాలుగు రోజులు.. తాడేపల్లిలో రెండున్నర రోజులు గడిపేసి వెళుతున్నారు. కళ్ళు మూసుకుంటే రెండేళ్లు దాటిపోయాయి. మరో మూడేళ్లు దాటి పోతే మన ప్రభుత్వం వచ్చేస్తుంది అని చెబుతున్నారు. ఫుల్ టైం రాజకీయాలు చేయకుండా పార్ట్ టైం రాజకీయాలకు పరిమితం అవుతున్నారు.ప్రస్తుతం వివిధ రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న పార్టీలు ఓడిపోయాయి. ఇదో ట్రెండ్ నడుస్తోంది. అయితే అధికార పార్టీలు ఏదో ఈజీగా ఓడిపోలేదు. అక్కడ విపక్షాలు గట్టి ప్రయత్నాలు చేశాయి. దానిపై సత్ఫలితాలు వచ్చాయి. ఈ ట్రెండ్ను ఇలానే కొనసాగించాలి అంటే ప్రజల్లో జగన్మోహన్ రెడ్డి ఉన్నారు అని భావన కలిగించాలి. కానీ ఎందుకు ఆయన జనం మధ్యకు వచ్చేందుకు పెద్దగా ఇష్టపడడం లేదు. అన్నింటికీ 2027 పాదయాత్రను చూపిస్తున్నారు. అయితే 2017 పాదయాత్ర ఒక ఎత్తు.. ఇప్పుడు ఒక ఎత్తు. ఎందుకంటే అప్పుడు అధికారంలో అంతకు ముందు లేరు. ఇప్పుడు అధికారంలోకి వచ్చి ఐదేళ్లు పాలించారు. అందుకే పాదయాత్ర పై కూడా అంతగా నమ్మకం పెట్టుకోకూడదు. అంతకుమించి పార్ట్ టైం రాజకీయాలు చేయకూడదు. ఇక జగన్మోహన్ రెడ్డి ఇష్టం.



# జనసేన ఒంటరి పోరు...



కాకినాడ, మే 8,ప్రస్తుతం సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున జరుగుతున్న ప్రచారం.. తమిళనాడులో విజయ్‌పార్టీ టీవీకే ఒంటరిగా నిలిచి సత్తా చాటిందని.. ఏపీలో మాత్రం జనసేన ఒంటరిగా పోటీ చేసేందుకు వెనుకంజ వేస్తోందని!. దీనిలో వాస్తవం లేకపోలేదు. 2019 ఎన్నికల్లో జనసేన దాదాపు ఒంటరిగానే బరిలో నిలిచింది. కమ్యూనిస్టులు, బీఎస్పీ వంటి వాటితో పొత్తు పెట్టుకున్నా.. అవి పెద్దగా లెక్కలోకిరాలేదు. ఒకరకంగా జనసేన ఒంటరి పోరాటమే చేసింది. కానీ, ఫలితం దక్కలేదు. . గ్రీన్ కార్డ్ కష్టాలతో అమెరికా వీడుతున్న భారతీయ దంపతులు దీంతోనే 2024లో పట్టుబట్టి టీడీపీ+ బీజేపీలను ఒకే వేదికపైకి చేర్చి జనసేన పోటీ చేసింది. తద్వారా తాను లబ్ధిపొంది.. ప్రభుత్వం ఏర్పాటు చేసే పరిస్థితి వచ్చింది. ఇదే ఫార్ములాను వచ్చే 15 సంవత్సరాలు కూడా అమలు చేయాలన్నది జనసేన వ్యూహం. కానీ, ప్రత్యర్థులు.. అదేసమయంలో రాజకీయ విశ్లేషకులు మాత్రం జనసేన ఒంటరిగా ఎందుకు పోటీ చేయదంటూ.. మళ్లీ ప్రశ్నిస్తున్నారు. దీనికి విజయ్‌ను ఉదాహరణగా చూపిస్తున్నారు. ఈ నేపథ్యంలో జనసేన ఒంటరిగా పోటీచేస్తే.. ఎవరికి లాభం.. ఎవరికి నష్టం అనే ప్రశ్నలు తెరపైకి వస్తున్నాయి. ఈ దఫా జనసేన ఒంటరిగా పోటీచేస్తే.. ఆ పార్టీకి ఖచ్చితమైన లాభం ఉంటుందన్న అంచనాలు వస్తున్నాయి. 2019లో లెక్కవేరు.. ప్రస్తుత లెక్క వేరని పరిశీలకులు చెబుతున్నారు. గత రెండేళ్ల కాలంలో పవన్ కల్యాణ్ ఉప ముఖ్యమంత్రిగా.. ఇతర శాఖలమంత్రిగా చేస్తున్న పనులు, రాజకీయంగా పార్టీలో కొన్ని ఒడిదుడుకులు వచ్చినా.. ఆయన పాటిస్తున్న సంయమనం వంటివి సాధారణ ప్రజలను కూడా మంత్రముగ్ధులను చేస్తున్నాయి. ఇక, అభివృద్ధిపరంగా కూడా.. పంచాయతీలను డెవలప్ చేస్తున్నారుఅంటే.. 2019 ఎన్నికల సమయంలో పవన్‌పై ఉన్న ఇమేజ్‌కు భిన్నంగా ఇప్పుడు పాలన పరంగా ఆయన ఇమేజ్ పెరిగిందన్న వాదన వినిపిస్తోంది. దీనికితోడు.. జనసేనలో క్షేత్రస్థాయి ఎమ్మెల్యేల పరిస్థితి ఎలా ఉన్నప్పటికీ.. పార్టీ అధినేతగా పవన్‌కు ఎలాంటి మచ్చలు మరకలు లేవు. పైగా.. గ్రామీణ, గిరిజిన, ఎస్సీ సామాజికవర్గాలకు ఆయన మరింత చేరువ అయ్యారు. పట్టణాలు, నగరాల్లోనూ 'ఫీల్ గుడ్ లీడర్'గా చూస్తున్నారు. ఈ పరిణామాలతో జనసేన కనుక ఒంటరిగా పోటీ చేసినా.. ఆ పార్టీకి లాభం చేకూరుతుందని మెజారిటీ విశ్లేషకులు చెబుతున్నారు. పైగా వైసీపీకి ఇది భారీ దెబ్బ అని అంటున్నారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు ఏదైనా ఉంటే.. అది ఈ దఫా జనసేనకు పడుతుందని కూడా చెబుతున్నారు.

# 72 నియోజకవర్గాల్లోనే టీడీపికి పాజిటివ్

గుంటూరు, మే 8,ఏపీ అధికార పార్టీ టీడీపీలో 'చేసుకున్న వారికి చేసుకున్నంత' అనే మాట వినిపిస్తోంది. కొందరు ఎమ్మెల్యేలు.. పనితీరులో ముందుంటే.. మరికొందరు వెనుకబడుతున్నారు. ముందున్న నాయకులు.. తమకు అంతాబాగుందని చెబుతున్నారు. వెనుకబడుతున్నవారు.. నెపాన్ని సర్కారుపైనో.. అధికారులపైనో నెట్టేస్తున్నారు. దీంతో ఇటీవల క్షేత్రస్థాయిలో జరుగుతున్న పరిణామాలపై పార్టీ ఆరా తీసింది. అసలు ఏం జరుగుతోందో తెలుసుకుంది. 135 నియోజకవర్గాల్లో టీడీపీ విజయం దక్కించుకుంది. 72 నియోజకవర్గాలలో పరిస్థితి బాగుందని పార్టీకి రిపోర్టులు వస్తున్నాయి. మరి మిగిలిన నియోజకవర్గాల పరిస్థితి ఏంటి? అనేది ప్రశ్న. ఇదే అసలు సర్వేకు కారణమైంది. నియోజకవర్గాల అభివృద్ధి విషయంలో నాయకులు దూకుడుగా వ్యవహరిస్తున్నవి.. 72 చోట్ల మాత్రమేనని అర్థమైంది. ఇక్కడ ప్రజలకు చేరువగా ఉండడమే కాకుండా కేంద్రం అందిస్తున్న వలు పథకాలను సద్వినియోగం చేసుకుంటున్నారు.తద్వారా రాష్ట్ర ప్రభుత్వంపై ఆధారపడకుండా.. నిధులు సమకూర్చుకుంటున్నారు. ఇలాంటి వాటిలో అనంతపురంలో మూడు నియోజకవర్గాలు.. చిత్తూరులో నాలుగు.. నెల్లూరు 3 ఇలా.. రాష్ట్ర వ్యాప్తంగా జిల్లాల వారీగా నియోజకవర్గాల లెక్క తేలింది. వీటిలో ఎంపీలతో సమన్వయం అవుతున్న ఎమ్మెల్యేలు.. వారికి సహకరిస్తున్న ఎంపీలు ఉన్న నియోజకవర్గాల్లో పరిస్థితి ఆశాజనకంగానేఉంది.

# వైసీపీ ప్రచార అస్త్రంగా వర్మ

కాకినాడ, మే 8,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి సరైన అస్త్రం దొరికింది. పిఠాపురం వర్మపై టిడిపి వేటు వేయడంతో.. ఇక వైసిపి సోషల్ మీడియాకు చేతినిండా పని దొరికింది. ఇప్పటికే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కూటమిలో విచ్ఛిన్నం తెచ్చేందుకు చేయని ప్రయత్నం అంటూ లేదు. కానీ ఆ ప్రయత్నాలు ఏవి ఫలించలేదు. అయితే గతంలో వైసిపి అధికారంలో ఉన్నప్పుడు కొంతమంది ఎమ్మెల్యేలు ధిక్కార స్వరం వినిపించారు. ఇప్పుడు అదే పరిస్థితిని తెచ్చి కూటమిలో విభేదాలు తెచ్చేందుకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రయత్నాలు సహజంగానే చేస్తుంది. ఇప్పటికే కృష్ణ జిల్లాలో ఒకరు లైన్ దాటి మాట్లాడుతున్నారు. పిఠాపురంలో సైతం వర్మ అలానే వ్యవహరిస్తున్నారు.. తాను కచ్చితంగా గెలిచే నియోజకవర్గం అనే ఆవేదన ఆయనలో ఉంటుంది. అది సహజం కూడా. అయితే డిప్యూటీ సీఎం గా పవన్ కళ్యాణ్ ఉన్నారు. కూటమి మరో 15 ఏళ్ల పాటు కొనసాగుతుంది కూడా. ఇటువంటి సమయంలో సహకరించాల్సింది పోయి వర్మ స్వతంత్రంగా ముందుకు వెళ్తున్నారు. ఆయన కోణంలో అది తప్పు లేదు కానీ.. కూటమిపరంగా మాత్రం ఇబ్బందులు తెచ్చిపెడుతోంది. అందుకే టిడిపి నాయకత్వం వర్మపై వేటు వేసినట్లు తెలుస్తోంది. పిఠాపురం నియోజకవర్గం కావాలా? లేకుంటే మంచి రాజకీయ భవిష్యత్తు కావాలా? అని టిడిపి హై కమాండ్ వర్మను కోరినట్లు తెలుస్తోంది. మూడు రోజుల కిందట వర్మ నారా లోకేష్ ను ప్రత్యేకంగా కలిశారు. ఆ తరువాత ఇప్పుడు వర్మను తొలగిస్తూ పర్యవేక్షణకు గాను ముగ్గురు సభ్యులతో కూడిన టిడిపి కమిటీని ఏర్పాటు చేశారు. కచ్చితంగా వర్మకు చెప్పి.. ఒప్పించి మరి ఆయనను తప్పించి ఉంటారన్న అనుమానాలు అంచనాలు ఉన్నాయి. అయితే ఇప్పుడు వైసీపీ అనుకూల మీడియా కచ్చితంగా వర్మకు జరిగిన అన్యాయం పై డిబేట్ పెడుతుంది. టిడిపికి వ్యతిరేకంగా ప్రచారం కూడా చేయిస్తుంది.వాస్తవానికి గతంలోనే వర్మ వైసీపీలోకి వెళ్లిపోతారన్న ప్రచారం పతాక స్థాయిలో జరిగింది. కూటమి అధికారంలోకి రాగానే వర్మకు ఎమ్మెల్సీ పదవి ఇస్తారని అప్పట్లో హామీ ఇచ్చినట్లు ప్రచారం జరిగింది. అయితే అధికారంలోకి వచ్చి నెలలు సంవత్సరాలు దాటుతున్న ఆయనకు ఎటువంటి పదవి లేకుండా పోయింది. దీంతో ఆయనలో అసహనం పెరిగిపోయిందని.. పదవి రాకుండా పవన్ కళ్యాణ్ అడ్డుకుంటున్నారని.. అందుకే వర్మ వైసీపీలో చేరిపోతారని లేనిపోని ప్రచారం సాగింది. అయితే ఇప్పుడు ఒకటి మాత్రం స్పష్టంగా తెలుస్తుంది. ఇదివరకే రాష్ట్ర కార్యవర్గంలోకి వర్మను తీసుకున్నారు. లోకేష్ ను కూడా వర్మ కలిశారు. ఆ తరువాత ఇంచార్జ్ పోస్టును తీసేసారు. వర్మ పిఠాపురం బాధ్యతలనుంచి తప్పుకుంటే కీలక పదవి కట్టబెట్టే హామీ లభించి ఉంటుంది అనేది పొలిటికల్ వర్గాల్లో ప్రచారం. త్వరలో వర్మను ఎమ్మెల్సీ చేస్తారని కూడా ఒక టాక్ ఉంది. అయితే టిడిపి ఇన్చార్జిగా మరో అధికార కేంద్రంగా పిఠాపురంలో మారకూడదని భావించి.. ఆయన అనుమతితోనే పదవి నుంచి తొలగించి ఉంటారన్న విశ్లేషణలు కూడా ఉన్నాయి. అయితే వర్మకు పదవి తొలగించిన తర్వాత ఆయన స్పందించిన తీరుబట్టి ఒక అంచనాకు రావచ్చు.రాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామం జరిగింది. కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ పదవి నుంచి వర్మను కలిగిస్తూ హై కమాండ్ నిర్ణయం తీసుకుంది. గత కొద్ది రోజులుగా జరుగుతున్న పరిణామాలతోనే తెలుగుదేశం పార్టీ నాయకత్వం ఈ నిర్ణయానికి వచ్చింది. వర్మను తొలగించి.. టిడిపి పర్యవేక్షణ బాధ్యతలను ముగ్గురు నేతలతో కూడిన కమిటీకి అప్పగించింది. వర్మ వ్యక్తిగత వ్యవహార శైలి కూటమి సమన్వయానికి విఘాతం కలిగిస్తున్న నేపథ్యంలోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. కూటమి విషయంలో ఇప్పటికే జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తన పార్టీ శ్రేణులకు ఎప్పటికప్పుడు హెచ్చరికలు జారీ చేస్తూ వచ్చారు. ఇప్పుడు అదే పవన్ కళ్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలో టిడిపి నుంచి కూటమికి ఇబ్బంది రాకుండా ఉండేందుకుగాను.. వర్మ పై వేటు వేసింది టిడిపి నాయకత్వం.మొన్నటి ఎన్నికల్లో పిఠాపురం నియోజకవర్గాన్ని పొత్తుల భాగంగా జనసేనకు కేటాయించారు. అయితే తెలుగుదేశం పార్టీకి ఇది బలమైన నియోజకవర్గం. అందుకే వర్మ నేతృత్వంలోని టిడిపి శ్రేణులు అభ్యంతరం తెలిపాయి. కానీ చంద్రబాబు చొరవ తీసుకొని ఒప్పించడంతో పవన్ గెలుపు కోసం కృషి చేశారు వర్మ. అంతవరకు ఓకే కాని ఎన్నికల ఫలితాలు వచ్చిన తరువాత.. వర్మ వైఖరిలో స్పష్టమైన మార్పు కనిపించింది. పిఠాపురం నియోజకవర్గంలో ఆధిపత్యం కోసం ఆయన గట్టి ప్రయత్నాలు చేశారు. ఈ క్రమంలో జనసేన నేతలతో ఘర్షణ వైఖరి అనుసరించారు. మొన్ననే జనసేన మాజీ ఎమ్మెల్యే దొరబాబుతో వీధి పోరాటానికి దిగారు. కేవలం ఉద్దేశపూర్వకంగా ప్రోటోకాల్ పేరుతో వర్మ ఘర్షణ వైఖరి అనుసరిస్తున్నారు

# చట్టంతోనే సోషల్ మీడియా కట్టడి



తర దేశాలతో పోల్చితే మనదేశంలో సోషల్ మీడియా చట్టాలు బలహీనంగా ఉన్నాయి. సామాజిక మాధ్యమాల పట్ల ప్రభుత్వాలు ఉదాసీనంగా వ్యవహరించడం దీనికి ప్రధాన కారణం. ప్రత్యర్థులను దొంగ దెబ్బతీయడానికి స్వార్థపర రాజకీయ నాయకులకు సోషల్ మీడియా ఒక ఆయుధంగా మారింది. విజ్ఞానాన్ని పంచుకోవడానికి, సమాచార చేరవేతకు, ప్రభుత్వమూ ప్రజల మధ్య సంధానానికీ ఎంతో ఉపయోగపడగలిగే సోషల్ మీడియాను కొందరు దుర్వినియోగం చేస్తున్నారు. ఫోటోలను, మాటలను మార్ఫ్ చేస్తూ లేనివి ఉన్నట్లుగా, ఉన్నవి లేనట్లుగా కల్పించడం చేస్తున్నారు. ఫోటోల మార్ఫింగ్, ఫోన్ ట్రాపింగ్‌ల కారణంగా వందల సంఖ్యలో కుటుంబాలు విచ్ఛిన్నం కావడమే గాక అనేకమంది మధ్యంతరంగా జీవితాలను ముగిస్తున్నారు. ఎలక్ట్రానిక్/ కంప్యూటర్ రంగంలో రోజురోజుకీ చోటు చేసుకొంటున్న మార్పులను ప్రజల కంటే ముందు మోసగాళ్ళూ, సంఘ విద్రోహులూ అందిపుచ్చుకుంటున్నారు. సాంకేతిక పరిజ్ఞానంపై పూర్తి స్థాయిలో అవగాహన లేకపోవడం వల్ల అమాయకులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో సోషల్ మీడియాను అసాంఘిక కార్యకలాపాల కోసం వాడుతున్న సంస్థలను, వ్యక్తులను నియంత్రిం చేందుకు ప్రభుత్వ కఠిన వ్యవహార శైలి మాత్రమే సరిపోదు. పటిష్టమైన చట్టాలను కూడా రూపొందించాలి. అమెరికాలో ఫెడరల్ ట్రేడ్ కమిషన్ (ఎఫ్‌టిసి) పేరిట సోషల్ మీడియాలో వచ్చే మోసపూరిత వ్యాపార ప్రకటనలు, పిల్లలను ఏమార్చే ప్రకటలను నివారించడానికి నిర్దిష్టమైన గైడ్‌లైన్స్ ఉన్నాయి. సెక్షన్ 230 ప్రకారం సోషల్ మీడియాలో తప్పుడు, మోసపూరిత సమాచారాన్ని చేరవేసేవారిపై కఠిన చర్యలు తీసుకొనే అవకాశం అక్కడ ఉంది. ఇదే చట్టాన్ని సవరించడం ద్వారా ద్వేషపూరిత ప్రసంగాలను, మాటలను ప్రచారం చేయకుండా నిషేధించారు. యూరోప్ దేశాలలో అయితే సమాచారాన్ని దొంగిలించినా, దుర్వినియోగం చేసినా భారీ మొత్తంలో జరిమానాలు విధించే విధంగా చట్టం రూపొందించారు. అసాంఘిక అంశాలు, ఉద్రిక్తతలు రెచ్చకొట్టే ప్రసంగాలు, చట్టసమ్మతంకాని సమాచారాలను ప్రచారం చేయకుండా ఉండటం కోసం ప్రత్యేకంగా 'డిజిటల్ సర్వీస్ ఆక్ట్'ను రూపొందించారు. అదే విధంగా అభ్యంతరకరమైన మాటలు, అబద్ధపు మాటలు, ప్రసంగాలు 24 గంటల్లోనే సోషల్ మీడియా నుంచి తొలగించడానికి వీలుగా 'ఈయు హేట్ స్పీచ్ కోడ్'ను రూపొందించారు. జర్మనీలో అభ్యంతరకరమైన, అబద్ధపు మాటలు, ప్రసంగాలు 24 గంటల్లోనే సోషల్ మీడియా నుంచి తొలగించని పక్షంలో పెద్ద మొత్తంలో జరిమానా విధించే విధంగా 'నెట్‌వర్క్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆక్ట్'ను రూపొందించారు. ఆస్ట్రేలియాలో సోషల్ మీడియాను నియంత్రించడానికి 'ఆన్‌లైన్ సేఫ్టీ ఆక్ట్' అమల్లోకి తెచ్చారు. అదేవిధంగా చైనా, సింగపూర్‌లలో కూడా సోషల్ మీడియా నియంత్రణకు పటిష్టమైన చట్టాలు అమలవుతున్నాయి. ఆయా దేశాలలో ఫేస్‌బుక్, ట్విట్టర్, యూట్యూబ్ వంటి సంస్థలన్నీ పైన తెలిపిన చట్టాలకు లోబడే సేవలందిస్తున్నాయి. న దేశంలో ప్రస్తుతం అమలులో ఉన్న సోషల్ మీడియా చట్టాలు చాలా బలహీనంగా ఉన్నాయి. భారతదేశంలో సోషల్ మీడియా నియంత్రణకు సంబంధించి 2021లో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఇంటర్మీడియటరీ గైడ్‌లైన్స్ అండ్ డిజిటల్ మీడియా ఎథిక్స్ కోడ్) రూల్స్ ఒక చట్టం రూపొందించారు. ఈ చట్టం ప్రకారం ఆన్‌లైన్‌లో అసాంఘిక అంశాలు, ఉద్రిక్తతలు రెచ్చగొట్టే ప్రసంగాలు, చట్టసమ్మతం కాని సమాచారాలను నియంత్రించాల్సి ఉంది. అయితే ఇందుకు అవసరమైన నిపుణులను, ఇతర సిబ్బందిని ప్రభుత్వాలు తగినంతగా నియమించలేదు. ఈ కారణంగా సోషల్ మీడియా దారుణంగా దుర్వినియోగం అవుతోంది. ముఖ్యంగా ఎన్నికల సమయంలో ఓట్ల సంపాదన, అధికారమే పరమావధిగా చేయకూడని ప్రచారమంతా చేస్తున్నారు. సోషల్ మీడియా ఉచితంగా లభించే వేదిక కావడం వల్ల మరింతగా రెచ్చిపోతున్నారు. ఎవరికి వారు ప్రచారం చేసుకొనే సమయంలో తమ గురించి తాము ఎంత గొప్పగా ప్రచారం చేసుకున్నప్పటికీ ఇబ్బంది లేదు, కానీ ఎదుటి వ్యక్తుల వ్యక్తిత్వాన్ని హననం చేసే విధంగా కామెంట్ చేయడం జీవితాలను అతలాకుతలం చేస్తోంది. ఎన్నికలలో విజయం సాధించడానికి కొన్ని సంస్థలు రాజకీయ పార్టీలకు ఇచ్చే సూచనలు నీచంగా ఉంటున్నాయి. సోషల్ మీడియా నియంత్రణకు సంబంధించి ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం చట్టాలు చేసుకోవడమే కాకుండా దేశం మొత్తంగా అమలయ్యే విధంగా ఒక నియంత్రణ చట్టాన్ని రూపొందించాలి. ఈ మేరకు మేధావులు, సాంకేతిక నిపుణుల సహకారం తీసుకోవాలి. ఇదే సమయంలో సోషల్ మీడియా నియంత్రణకు చాలీచాలని స్థానిక పోలీసులతో కాకుండా నైపుణ్యం కలిగినవారితో ప్రత్యేకంగా పోలీసింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలి. సోషల్ మీడియా నియంత్రణకు సంబంధించి ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం చట్టాలు చేసుకోవడమే కాకుండా దేశం మొత్తంగా అమలయ్యే విధంగా ఒక నియంత్రణ చట్టాన్ని రూపొందించాలి.

# జ్వరం వచ్చినప్పుడు మటన్ తింటున్నారా..?



జ్వరం వచ్చినప్పుడు ఏం తినాలి, ఏం తినకూడదు అన్నది చాలామందికి సందేహం. మటన్ లాంటి మాంసాహారం తినడం వల్ల లాభాలు, నష్టాలు ఏంటో చాలామందికి తెలియదు. సాధారణంగా జ్వరం వచ్చినప్పుడు తేలికగా జీర్ణమయ్యే ఆహారాలను తీసుకోవడం మంచిది. మటన్ లాంటి మాంసాహారం జీర్ణం కావడానికి కాస్త ఎక్కువ సమయం పడుతుంది. అంతేకాకుండా, జ్వరం వల్ల శరీరం బలహీనంగా ఉన్నప్పుడు మాంసం జీర్ణం కావడం కష్టమవుతుంది. ఇది జీర్ణ సంబంధిత సమస్యలకు దారితీయవచ్చు.కానీ, ఈ విషయంలో ఒక నిర్దిష్ట నియమం లేదు. కొంతమంది వైద్య నిపుణులు జ్వరం తీవ్రత, వ్యక్తి ఆరోగ్య పరిస్థితులు బట్టి మాంసాహారం తీసుకోవడం గురించి వేర్వేరు సలహాలు ఇస్తారు. ప్రయోజనాలు: మటన్‌లో ప్రోటీన్లు ఎక్కువగా ఉంటాయి. జ్వరం వల్ల శరీరం బలహీనపడినప్పుడు, ఈ ప్రోటీన్లు శరీరాన్ని తిరిగి బలోపేతం చేయడానికి సహాయపడతాయి.మటన్‌లో ఐరన్ పుష్కలంగా ఉంటుంది. జ్వరం వల్ల రక్తహీనత వచ్చే అవకాశం ఉంటుంది. ఈ సమయంలో ఐరన్ శరీరానికి చాలా అవసరం.మటన్‌లో విటమిన్ బి12, జింక్ వంటి ఇతర ముఖ్యమైన పోషకాలు కూడా ఉంటాయి. ఇవి శరీర రోగ నిరోధక శక్తిని పెంచడానికి సహాయపడతాయి. "చికెన్: కోడి మాంసాన్ని షాపు నుంచి తెచ్చాక కడగకూడదా? వాష్ చేస్తే ప్రమాదమా? మరి ఎలా వండాలి?" నష్టాలు: జ్వరం వచ్చినప్పుడు జీర్ణ వ్యవస్థ బలహీనంగా ఉంటుంది. మటన్ లాంటి భారీ ఆహారాన్ని జీర్ణించుకోవడం కష్టం కావచ్చు. ఇది జీర్ణ సమస్యలకు దారి తీయవచ్చు.కొంతమందికి మటన్ తినడం వల్ల జ్వరం మరింత పెరగవచ్చు. ఎందుకంటే మటన్ శరీర ఉష్ణోగ్రతను పెంచే గుణం కలిగి ఉంటుంది.మటన్‌లో కొవ్వు శాతం ఎక్కువగా ఉంటుంది. జ్వరం వచ్చినప్పుడు కొవ్వు శాతం ఎక్కువగా ఉండే ఆహారాన్ని తినడం మంచిది కాదు. ముగింపు: జ్వరం వచ్చినప్పుడు మటన్ తినాలా వద్దా అనే నిర్ణయం వ్యక్తి ఆరోగ్య పరిస్థితులు, జ్వరం తీవ్రత, వైద్యుని సలహా ఆధారంగా తీసుకోవాలి. సాధారణంగా తేలికపాటి ఆహారాలను తీసుకోవడం మంచిది. గమనిక: ఈ సమాచారం కేవలం సాధారణ సమాచారం కోసం మాత్రమే. ఏదైనా ఆరోగ్య సమస్య ఉన్నప్పుడు వైద్యుని సలహా తీసుకోవడం చాలా ముఖ్యం.

# వైన్ తాగితే అందం పెరుగుతుందా? దీనిలో నిజమెంత?


వైన్ అనేది పులియబెట్టిన ద్రాక్ష నుండి తయారు చేయబడిన మద్య పానీయం. దీని తయారీ ప్రక్రియ చాలా సున్నితమైనది . వైన్ తాగితే అందం పెరుగుతుందనేది ఒక సాధారణ నమ్మకం. కానీ ఇది పూర్తిగా నిజం కాదు. వైన్‌లోని కొన్ని పదార్థాలు చర్మానికి మేలు చేయవచ్చు అనేది నిజమే. ఉదాహరణకు, రెడ్ వైన్‌లో ఉండే రెస్వెరాట్రాల్ అనే యాంటీ ఆక్సిడెంట్ చర్మాన్ని వృద్ధాప్యం నుండి కాపాడుతుంది. రెడ్ వైన్, ఆరోగ్యానికి, అందానికి కొన్ని ప్రయోజనాలను అందిస్తుందని పరిశోధనలు సూచిస్తున్నాయి. వైన్ తాగడం వల్ల అందం పెరుగుతుందని చెప్పడం కంటే, వైన్‌లోని కొన్ని పదార్థాలు చర్మానికి మేలు చేస్తాయి అని చెప్పడం సరైనది. "మందబాబులకు గట్టి షాకిచ్చిన తెలంగాణ ప్రభుత్వం" 1. చర్మం ఆరోగ్యం వైన్‌లో యాంటీఆక్సిడెంట్లు చర్మాన్ని ఫ్రీ రాడికల్స్ నుండి రక్షించి, దాని మెరుపును మెరుగుపరచడంలో సహాయపడతాయి. ఇది కోలాజన్ ఉత్పత్తిని పెంచడంతో చర్మం గట్టి మరియు సజీవంగా కనిపిస్తుంది. రెగ్యులర్‌గా తక్కువ మోతాదులో వైన్ తీసుకోవడం వల్ల వృద్ధాప్య లక్షణాలు ఆలస్యంగా కనిపించవచ్చని కొన్ని అధ్యయనాలు చెబుతున్నాయి. 2. రక్త ప్రసరణలో మెరుగుదల వైన్ తాగడం వల్ల రక్త ప్రసరణ సజావుగా ఉండి, చర్మానికి సరిపడిన ఆక్సిజన్ అందేలా చేస్తుంది. ఇది సహజంగా చర్మం మెరిసేలా చేస్తుంది. రెడ్ వైన్‌లోని యాంటీ ఆక్సిడెంట్లు కొన్ని రకాల క్యాన్సర్‌లను నిరోధించడంలో సహాయపడతాయి. 3. గుండె



ఆరోగ్యం రెడ్ వైన్‌లోని పాలీఫెనాల్స్ గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. ఇవి రక్తనాళాలను విస్తరింపజేసి, రక్త ప్రసరణను మెరుగుపరుస్తాయి. దీన్ని తక్కువ మోతాదులో తాగడం గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది. గుండె ఆరోగ్యం మెరుగుపడితే, చర్మానికి కూడా మేలు జరుగుతుంది. ఇది హార్మోన్ల సమతుల్యతను కూడా ప్రభావితం చేయవచ్చు.

# ప్రొజెన్ ఫుడ్స్ అధికంగా తింటున్నారా? క్యాన్సర్, గుండె పోటు సమస్యలను కొని తెచ్చుకున్నట్లే?

ప్రొజెన్ ఫుడ్స్ (ఈతీనీళివని ఈనీనీటబ) అనేవి నేటి శ్రామిక జీవితంలో సౌలభ్యంగా తినదగిన ఆహారంగా మారాయి. ఇవి తక్కువ సమయం తీసుకొని సులభంగా తయారవుతాయి. కాబట్టి అందరి జీవితాలలో సాధారణంగా మారాయి. అయితే, ప్రొజెన్ ఫుడ్స్ ఎక్కువగా తినడం అనారోగ్య సమస్యలకు దారితీస్తుంది. ప్రాసెస్ చేయబడిన విధానం, రసాయనాలు, సింథటిక్ పదార్థాల వల్ల వీటి ప్రభావం శరీరానికి దీర్ఘకాలికంగా హానికరంగా ఉంటుంది. 1. అధిక సోడియం ప్రొజెన్ ఫుడ్స్‌ను నిల్వ చేసేందుకు అధిక ఉప్పు (సోడియం)ను ఉపయోగిస్తారు. ఈ అధిక సోడియం కారణంగా రక్తపోటు (బీపీ) పెరగడం, గుండె సంబంధిత సమస్యలు రావడం వంటి సమస్యలు ఉత్పన్నమవుతాయి. దీర్ఘకాలికంగా వీటిని తరచూ తినడం గుండెపోటు ప్రమాదాన్ని పెంచుతుంది. " వాము ఇచ్చే అద్భుత ప్రయోజనాలు తెలిస్తే వామ్మో అనాల్సిందే!" 2. జీర్ణ సంబంధిత సమస్యలు ప్రొజెన్ ఫుడ్స్‌లో రసాయన పదార్థాలు, ప్రిజర్వేటివ్స్ ఎక్కువగా ఉంటాయి. ఇవి జీర్ణవ్యవస్థ మీద ప్రతికూల ప్రభావం చూపించవచ్చు. ఫైబర్ లేకపోవడం వల్ల అజీర్ణం, జీర్ణాశయ సమస్యలు కలుగుతాయి. 3. కొలెస్ట్రాల్ పెరుగుదల ప్రొజెన్ ఫుడ్స్‌లో అధిక కొవ్వు , ప్రాసెస్ చేసిన నూనెలు ఉపయోగిస్తారు. ఇవి మంచికొలెస్ట్రాల్ (ఊఆఒ) తగ్గించి, చెడు కొలెస్ట్రాల్‌స్థాయిని పెంచుతాయి. దీని వల్ల గుండె సంబంధిత వ్యాధులు వచ్చే అవకాశం ఉంటుంది. 4. బరువు పెరగడం ప్రొజెన్ ఫుడ్స్‌లో అధిక క్యాలరీలు, చక్కెర, ప్రాసెస్ చేసిన కార్బోహైడ్రేట్స్ ఉంటాయి. ఇవి క్రమంగా బరువు పెరగడానికి దారితీస్తాయి. ఫాస్ట్ ఫుడ్స్ తరహాలో ఉన్న ఈ ఆహారం తరచూ తింటే ఒబేసిటీ రిస్క్ ఎక్కువగా ఉంటుంది. "సీతాఫలాలు వీళ్ళు అసలే తినొద్దు.. డేంజర్!" 5. డయాబెటిస్ ప్రమాదం ప్రొజెన్ ఫుడ్స్‌లో అధికంగా చక్కెరను ఉపయోగిస్తారు. ఇవి రక్తంలోని గ్లూకోజ్ స్థాయిని పెంచడం ద్వారా టైప్ 2 డయాబెటిస్ వచ్చే ప్రమాదాన్ని పెంచుతాయి. ప్రొజెన్ ఫుడ్స్ తయారీ ప్రక్రియలో పోషకాలు దెబ్బతింటాయి. విటమిన్లు, ఖనిజాలు వంటి పౌష్టిక పదార్థాలు తగ్గిపోతాయి. దీని వల్ల శరీరం అవసరమైన పౌష్టికతను పొందలేకపోవడం అనారోగ్యానికి దారితీస్తుంది. 7. క్యాన్సర్ ముప్పు ప్రొజెన్ ఫుడ్స్‌లో ఉపయోగించే కొన్ని ప్రిజర్వేటివ్స్ (జీవపు కలపులు, సోడియం నైట్రేట్ వంటి రసాయనాలు) దీర్ఘకాలంలో క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతాయి. ముఖ్యంగా ప్రాసెస్ చేసిన మాంసం కలిగిన ఫుడ్స్ విషయంలో ఇది ఎక్కువగా కనిపిస్తుంది. 8. హార్మోన్ల అసమతుల్యత ప్రొజెన్ ఫుడ్స్‌లో ఉపయోగించే కొన్నిరకాల రసాయనాలు, ఆర్టిఫిషియల్ ఫ్లేవర్స్ హార్మోన్ల అసమతుల్యతకు దారితీస్తాయి. ఇది ముఖ్యంగా పెరుగుతున్న పిల్లల శరీరాభివృద్ధిపై ప్రతికూల ప్రభావాన్ని చూపిస్తుంది. "అర్ధరాత్రి వరకు మేల్కొంటున్నారా? నిద్ర తగ్గితే ఎంత డేంజరో తెలుసా?" ఆరోగ్యకరమైన ప్రత్యామ్నాయాలు గృహంలో తయారుచేసిన తాజా ఆహారం తీసుకోవడం ఆరోగ్యానికి మంచిది. తక్కువ ప్రాసెస్ చేసిన ఆహారం ఎంపిక చేసుకోవాలి. ప్రొజెన్ ఫుడ్స్ కొనుగోలు చేసేముందు వాటి పోషక సమాచారం చదవడం అలవాటు చేసుకోవాలి. పండ్లు, కూరగాయలు, తేలికపాటి ధాన్యాలు వంటి ఆరోగ్యకర ఆహారాన్ని మీ ఆహారంలో చేర్చుకోవాలి. ప్రొజెన్ ఫుడ్స్ అందుబాటులో సులభమైనవి అయినప్పటికీ, ఎక్కువగా తినడం ఆరోగ్యంపై దుష్ప్రభావాలు చూపిస్తుంది. దీన్ని పరిమితంగా తీసుకోవడం, పౌష్టికమైన ఆహారం కోసం కృషి చేయడం చాలా ముఖ్యం. ఆరోగ్యకరమైన జీవనశైలి కోసం జాగ్రత్తలు తీసుకోవడం అవసరం.




# ఉదయాన్నే గోండు కటిరా నీటిని తాగితే మీలో ఆ శక్తికి తిరుగుండదు!!

గోండు కటిరా ఒక సహజమైన పదార్థం, ఇది చెట్ల నుండి వచ్చే ఔషధ రసాయనంగా ప్రసిద్ధి చెందింది. ఇది ముఖ్యంగా వేడి వాతావరణంలో శరీరానికి ఉపశమనం కలిగించడంలో, శరీర ఉష్ణోగ్రతను నియంత్రించడంలో సహాయపడుతుంది. గోండు కటిరా నీటిని ప్రతిరోజూ తాగడం ద్వారా అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చు. శరీరాన్ని చల్లబరచడం, డిటాక్స్ చేయడం, జీర్ణశక్తి పెంచడం వంటి ప్రయోజనాలతో ఇది ఒక సహజమైన ఆరోగ్యవర్ధక పానీయంగా నిలుస్తుంది. 1. శరీర ఉష్ణోగ్రతను నియంత్రణ గోండు కటిరా శరీరాన్ని చల్లబరచే గుణాలను కలిగి ఉంటుంది. వేసవికాలంలో దీన్ని తాగడం ద్వారా ఒత్తిడిని తగ్గించడమే కాకుండా, గాలి వేడి నుంచి రక్షణ పొందవచ్చు. ఇది శరీరంలోని వేడి తగ్గించడానికి సహాయపడుతుంది.గోండు కటిరాలో శక్తినిచ్చే సమ్మేళనాలు ఉన్నాయి. ఇది శరీరాన్ని రీహైడ్రేట్ చేయడంలో సహాయపడుతుంది. ముఖ్యంగా వ్యాయామం తర్వాత లేదా వేడి వాతావరణంలో శక్తిని తిరిగి పొందడానికి ఇది సహకరిస్తుంది. "శరీరంలో యూరిక్ యాసిడ్ పెంచే కూరగాయలు.. ఎక్కువ తిన్నారో..?" 2. జీర్ణశక్తి మెరుగుదల గోండు కటిరా నీటిని తాగడం జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది. ఇది అజీర్ణం, గ్యాస్, మరియు చర్మ సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. ఇది ప్రొబయోటిక్ లక్షణాలతో కూడి ఉండడం వల్ల జీర్ణం సాఫీగా జరిగేలా చేస్తుంది. గోండు కటిరాలో ఉన్న ఫైబర్ మలబద్ధకాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. కడుపు సమస్యలతో బాధపడుతున్న వారు దీన్ని సహజమైన చిట్కాగా ఉపయోగించవచ్చు. 3. మధుమేహ నియంత్రణ గోండు కటిరాలో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది, ఇది రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడంలో సహాయపడుతుంది. మధుమేహం ఉన్నవారు పరిమిత మోతాదులో దీనిని తీసుకోవడం వల్ల ప్రయోజనాలు పొందగలరు. గోండు కటిరా సహజ ఔషధ గుణాల వల్ల ఒత్తిడిని తగ్గించి, మెదడు పనితీరును మెరుగుపరుస్తుంది. ఇది ప్రశాంతమైన నిద్రకు సహాయపడుతుంది. 4 . ఎముకల ఆరోగ్యం గోండు కటిరాలో కాల్షియం వంటి ముఖ్యమైన ఖనిజాలు ఉంటాయి. ఇది ఎముకల దృఢత్వాన్ని మెరుగుపరచడంలో, ఎముక సంబంధిత వ్యాధులను నివారించడంలో ఉపయోగపడుతుంది. "బిర్యానీ అధికంగా తింటున్నారా? అయితే కొలెస్ట్రాల్ కొండలా పెరిగిపోవడం ఖాయం..!!" 5 . చర్మ ఆరోగ్యం గోండు కటిరా నీటిని తాగడం వల్ల చర్మ సౌందర్యం మెరుగుపడుతుంది.. ఇది చర్మం మృదువుగా ,సురక్షితంగా ఉండేందుకు దోహదపడుతుంది. గోండు కటిరా నీటిని తాగడం ద్వారా శరీరంలోని విషపదార్థాలను బయటకు పంపించడం సులభం. ఇది సహజమైన డిటాక్సిఫైయింగ్ ఏజెంట్‌గా పనిచేస్తుంది. 6. బరువు తగ్గడం గోండు కటిరాలో కొవ్వు కంటెంట్ తక్కువగా ఉంటుంది, ఇది బరువు తగ్గడం కోసం ప్రయత్నించే వారికి అనువైనది. ఇది ఆకలి నియంత్రణలో కూడా సహాయపడుతుంది. ఎలా ఉపయోగించాలి? ఒక గ్లాసు నీటిలో కొన్ని గోండు కటిరా ముక్కలను రాత్రంతా నానబెట్టండి. ఉదయాన్నే మిక్స్ చేసి దానిలో నిమ్మరసం, తేనె కలిపి తాగితే మంచి ఫలితాలు కనిపిస్తాయి.


# స్పోర్ట్స్ న్యూస్

## ఆ నిబంధనను సవరించి పేసర్లకు వెసులుబాటు కల్పించాలి: సునీల్ గావస్కర్



టీ20 క్రికెట్ ఫార్మాట్ ఇటీవల కాలంలో పూర్తిగా మారిపోయింది. 20 ఓవర్లలోనే బ్యాటర్లు 250కి పైగా పరుగులు చేయగలుగుతున్నారు. బౌలర్లు ఎన్ని విధాలుగా ప్రయత్నించినా బ్యాటర్లను ఆపడం కష్టతరమవుతుంది. ఇదే విషయంపై టీమిండియా దిగ్గజం సునీల్ గావస్కర్ స్పందించాడు. టీ20 క్రికెట్ వచ్చాక ఆట పూర్తిగా బ్యాటర్ల వైపు మళ్లిందని ఆందోళన వ్యక్తం చేశాడు. బౌండరీలు చిన్నవిగా ఉండటం, ఫీల్డింగ్ పరిమితులు పెరగడం, పవర్‌ఫుల్ బ్యాట్లు రావడం వల్ల బౌలర్ల పరిస్థితి దయనీయంగా మారిందని పేర్కొన్నాడు. ఈ నేపథ్యంలో క్రికెట్ నిబంధనల్లో కీలక మార్పులు అవసరమని సూచించాడు. టీమిండియా దిగ్గజం, ఐసీసీ క్రికెట్ కమిటీ ఛైర్మన్ సౌరవ్ గంగూలీకి ఈ విషయంపై కీలక విజ్ఞప్తి చేశాడు.'బ్యాటర్‌కు ఇలాంటి షాట్ ఆడొద్దని చెప్పలేం కదా! బౌలర్లకు మాత్రం ఎందుకు అన్ని ఆంక్షలు? తదుపరి ఐసీసీ సమావేశంలో బౌలర్ల పరిస్థితిపై కూడా ఆలోచించండి. బౌన్సర్ వైడ్ నిబంధనను సవరించి పేసర్లకు కొంత వెసులుబాటు కల్పించాలి. బౌలర్ వేసిన బౌన్సర్ బ్యాటర్ తలకు కొద్దిగా ఎత్తుకు వెళ్లినా అది 'వైడ్'గా ప్రకటిస్తున్నారు. ఇది పేసర్‌ను ఒక చేతిని కట్టేసి బౌలింగ్ చేయమన్నట్లే ఉంటుంది. బౌలర్లకు కూడా కొంత స్వేచ్ఛ ఇవ్వాలి. బ్యాటర్ సాధారణ స్టాన్స్ కంటే ఒక అడుగు ఎత్తులో వెళ్లే బంతిని వైడ్‌గా పరిగణించకుండా ఉంటే పేసర్లకు కాస్త ఉపశమనం లభిస్తుంది' అని గంగూలీని గావస్కర్ కోరాడు.

## ఐపీఎల్ 2026: జట్టుతో కలిసిన ఎంఐ కెప్టెన్ హార్దిక్ పాండ్య



ఐపీఎల్ 2026లో ముంబై ఇండియన్స్ జట్టు అత్యంత పేలవ ప్రదర్శన కనబరుస్తోంది. అయితే ఎంఐ కెప్టెన్ హార్దిక్ పాండ్య లఖ్‌నవూతో జరిగిన మ్యాచ్‌కు గాయం కారణంగా దూరమైన సంగతి తెలిసిందే. ఆ మ్యాచ్‌లో సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్సీ చేశాడు. అయితే మే 10న రాయ్‌పూర్ వేదికగా ఆర్సీబీ, ముంబై ఇండియన్స్ జట్లు తలపడనున్నాయి. ఈ మ్యాచ్‌కు కూడా హార్దిక్ అందుబాటులో ఉండబోడని ప్రచారం జరిగింది. కానీ బెంగళూరుతో జరిగే కీలక పోరుకు పాండ్య బరిలోకి దిగే అవకాశం ఉంది. రాయ్‌పూర్‌కు చేరుకుని పాండ్య జట్టుతో కలిశాడు. ఈ మేరకు ముంబై ఇండియన్స్ సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టింది.ఎంఐ ఈ సీజన్‌లో ఇప్పటి వరకు పది మ్యాచ్‌లు ఆడి కేవలం మూడింట్లోనే గెలిచింది. 6 పాయింట్లతో పట్టికలో 9వ స్థానంలో కొనసాగుతోంది. కెప్టెన్‌గా, ప్లేయర్‌గా విఫలమవుతూ వస్తోన్న హార్దిక్ పాండ్యపై తీవ్రస్థాయిలో విమర్శలు వెల్లువెత్తుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఎల్ఎస్‌జీతో జరిగిన మ్యాచ్‌లో వెన్ను నొప్పి కారణంగా జట్టుకు దూరమయ్యాడు. ఆ మ్యాచ్‌లో సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్సీ చేశాడు. రోహిత్ శర్మ దూకుడు నాక్‌తో వరుస ఓటముల తర్వాత ఎంఐ విజయం సాధించింది. దీంతో హార్దిక్‌ను తప్పించి సూర్యనే కెప్టెన్‌గా కొనసాగించాలనే డిమాండ్లు బలంగా వినిపిస్తున్నాయి. దీంతో పాండ్య జట్టుకు దూరంగా ఉంటాడనే ప్రచారమూ జరిగింది. ఈ నేపథ్యంలో హార్దిక్ తిరిగి జట్టుతో కలవడంతో ఆ ఊహాగానాలకు చెక్ పడినట్లు అయింది. ఇదిలా ఉంటే, ముంబై ఇండియన్స్ ప్లే ఆఫ్స్ చేరాలంటే ఇప్పటి నుంచి ఆడే ప్రతి మ్యాచ్‌లోనూ గెలిచి తీరాలి. దాంతోపాటు ఇతర జట్ల ఫలితాలపై కూడా ఆధారపడక తప్పదు.


## 21 ఏళ్లకే వైభవ్ రిటైరవుతాడు.. ఇంగ్లండ్ దిగ్గజం సంచలన వ్యాఖ్యలు



టీమిండియా చిచ్చర పిడుగు వైభవ్ సూర్యవంశీ విధ్వంసకర బ్యాటింగ్‌తో క్రికెట్ ప్రపంచాన్ని ఆశ్చర్యపరుస్తున్నాడు. క్రికెట్ దిగ్గజాలకు సైతం సాధ్యం కానీ పలు రికార్డులను ఈ యువ సంచలనం నమోదు చేశాడు. 15 ఏళ్ల వయసుకే దాదాపు అన్ని రికార్డులు తన పేరిట లిఖించుకున్నాడు. ముఖ్యంగా ఐపీఎల్ లీగ్‌లో వైభవ్‌ను ఆపడం అసాధ్యంగా కనిపిస్తుంది. త్వరలో వైభవ్‌ను టీమిండియాకు ఎంపిక చేయాలని సర్వత్రా డిమాండ్లు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే తాజాగా ఇంగ్లండ్ దిగ్గజం ఫిల్ టఫ్నెల్ వైభవ్‌పై ఓ సరదా కామెంట్ చేశాడు.'స్టిక్ టు క్రికెట్' అనే పాడ్‌కాస్ట్‌లో టఫ్నెల్ మాట్లాడుతూ... వైభవ్ ప్రస్తుతం ఉన్న ఫామ్‌నే కొనసాగిస్తే 21 ఏళ్లకే బర్నౌట్ అవుతాడని అన్నాడు. ఆ వయసుకే కావాల్సినంత డబ్బు సంపాదించుకొని రిటైరవుతాడంటూ సరదా వ్యాఖ్యలు చేశాడు. ముఖ్యంగా వైభవ్ ఐపీఎల్ 2026 ప్రదర్శనలను కొనియాడాడు. 'స్టిక్ టూ క్రికెట్' షోలో టఫ్నెల్‌తో పాటు మైఖేల్ వాన్, అలిస్టర్ కుక్, డేవిడ్ లాయిడ్ లాంటి ఇతర ఇంగ్లండ్ దిగ్గజాలు పాల్గొన్నారు. వారి ముందే వైభవ్‌పై ప్రశంసల వర్షం కురిపించాడు.తరుచూ భార క్రికెటర్లపై అక్కసు వెళ్లగక్కే మైఖేల్ వాన్ కూడా వైభవ్‌ను ప్రశంసించడం గమనార్హం. క్రిస్ గేల్ లాంటి విధ్వంసకర ఆటగాడు కెరీర్ మధ్యలో 30 బంతుల్లో సెంచరీ చేస్తే.. వైభవ్ 14 ఏళ్ల వయసులోనే 35 బంతుల్లో శతకం చేశాడంటూ వాన్ కొనియాడాడు. ప్రస్తుత ఐపీఎల్ సీజన్‌లో వైభవ్ ఇప్పటికే 37 సిక్సర్లు కొట్టి బౌలర్ల గుండెల్లో రైళు పరిగెట్టిస్తున్నాడంటూ వాన్ ప్రశంసించాడు. వైభవ్‌ను ప్రపంచంలోనే అత్యుత్తమ సిక్సర్ల హిట్టర్ అంటూ మరో ఇంగ్లండ్ దిగ్గజం అలిస్టర్ కుక్ ఆకాశానికెత్తాడు. మొత్తంగా మొట్టమొదటి సారి ఇంగ్లండ్ దిగ్గజాలంతా వైభవ్‌ను ముక్తకంఠంతో కొనియాడటం విశేషం.

## కోహ్లీ ఇచ్చిన సలహాను అతడిపైనే ప్రయోగించా: ప్రిన్స్ యాదవ్

ఐపీఎల్ 2026లో డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు నాలుగో ఓటమిని నమోదు చేసింది. గురువారం లఖ్‌నవూ సూపర్ జెయింట్స్‌పై 9 పరుగుల తేడాతో పరాజయం పాలైంది. దీంతో 12 పాయింట్లతో పట్టికలో మూడో స్థానంలో కొనసాగుతోంది. అయితే ఎల్ఎస్‌జీతో మ్యాచ్‌లో ఆర్సీబీ స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ డకౌట్ అయిన సంగతి తెలిసిందే. ప్రిన్స్ యాదవ్ బౌలింగ్‌లో కోహ్లీ క్లీన్ బౌల్డ్ అయ్యాడు. 140.4కి.మీ వేగంతో వచ్చిన ఔట్ స్వింగర్‌ను విరాట్ సరిగ్గా అంచనా వేయలేక ఔటై పెవిలియన్ చేరాడు. ఛేజ్ మాస్టర్ విరాట్.. ఐపీఎల్‌లో లక్ష్యఛేదనలో తొమ్మిదేళ్ల తర్వాత డకౌట్ అవ్వడం ఇదే తొలిసారి. మ్యాచ్ అనంతరం కోహ్లీని ఔట్ చేయడంపై ఎల్ఎస్‌జీ బౌలర్ ప్రిన్స్ యాదవ్ స్పందించాడు.'ఈ సీజన్‌లో ఆర్సీబీతో జరిగిన గత మ్యాచ్ అనంతరం విరాట్ భయ్యాతో నేను మాట్లాడాను. బంతి ఒక నిర్దిష్ట లెంగ్త్‌లో స్వింగ్ అవుతున్నంతసేపు అదే లెంగ్త్‌లో బౌలింగ్ చేయాలని సలహా ఇచ్చాడు. ఇప్పుడు తెలివిగా ఆ చిట్కాను పాటించి అతడిని ఔట్ చేశాను' అని ప్రిన్స్ యాదవ్ వెల్లడించాడు. ఆర్సీబీతో మ్యాచ్‌లో ప్రిన్స్ 3 వికెట్లతో చెలరేగిన సంగతి తెలిసిందే. మ్యాచ్ ముగిసిన తర్వాత ప్రిన్స్ యాదవ్‌ను కోహ్లీ అభినందించాడు. ఇదిలా ఉంటే, ప్రిన్స్ యాదవ్ ఈ సీజన్‌లో ఇప్పటి వరకు పది మ్యాచ్‌లు ఆడి 16 వికెట్లు పడగొట్టాడు.




## టీ20 జట్టులో భారీ మార్పులు.. సూర్య స్థానంలో శ్రేయాస్‌కు పగ్గాలు !




ముంబై: టీమిండియా టీ20 జట్టులో భారీ మార్పులు జరిగే అవకాశాలు ఉన్నాయి. ఇండియాకు 2026 టీ20 వరల్డ్‌కప్‌ను సూర్యకుమార్ అందించిన విషయం తెలిసిందే. అయితే అతన్ని సారథ్యం నుంచి తప్పించాలని బీసీసీఐ వర్గాలు భావిస్తున్నట్లు తెలుస్తోంది. అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలెక్షన్ కమిటీ .. కొత్త కెప్టెన్‌ను ఎంపిక చేసే అవకాశాలు ఉన్నాయి. టీమిండియా టీ20 కెప్టెన్‌గా శ్రేయాస్ అయ్యర్‌కు ఛాన్స్ ఇవ్వాలని బీసీసీఐ వర్గాలు భావిస్తున్నట్లు సమాచారం. ఈ యేటి ఐపీఎల్ సీజన్‌లో పంజాబ్ కింగ్స్ కెప్టెన్‌గా శ్రేయాస్ అయ్యర్ ఇరగదీస్తున్నాడు. రాబోయే సిరీస్‌ల్లో కెప్టెన్సీతో పాటు యువ ఆటగాళ్లకు కూడా అవకాశం ఇవ్వాలని బీసీసీఐ భావిస్తున్నది.ఐర్లాండ్, ఇంగ్లండ్ టూర్లకు వెళ్లే జట్టుల్లో యువతకు చోటు దక్కే ఛాన్సు ఉన్నది. ఇటీవల సూర్యకుమార్ యాదవ్ తన బ్యాట్‌కు పెద్దగా పనిచెప్పడం లేదు. సూర్య రాణించలేకపోతున్నాడని ఆరోపణలు వస్తున్నాయి. సెలక్షన్ కమిటీ చీఫ్ అజిత్ అగార్కర్ కూడా సూర్య విషయంలో సహనాన్ని కోల్పోయినట్లు తెలుస్తోంది. ఫామ్‌లో లేని సూర్య స్థానంలో శ్రేయాస్‌ను కెప్టెన్‌గా దించాలని భావిస్తున్నారు. మరీ పేలవంగా ఆడుతున్న సూర్య టీమిండియా బృందంలో చోటు దక్కించుకుంటాడా అన్న అనుమానాలు కూడా వ్యక్తం అవుతున్నాయి.నిజానికి టీ20ల్లో సూర్యకు మంచి రికార్డు ఉన్నది. కానీ ఇటీవల అతని ఫామ్ సరిగాలేదు. ఐపీఎల్ లో ఈసారి అతను ముంబై ఇండియన్స్ తరపున 10 మ్యాచుల్లో కేవలం 195 రన్స్ మాత్రమే చేశాడు. అయితే చేతిమడిమ సమస్యతో సూర్య బాధపడుతున్నాడని, అయినా నొప్పితోనే ఆడుతున్నాడని ఓ నివేదిక ద్వారా తెలిసింది. ఇక శ్రేయాస్ అయ్యర్ ఈ ఐపీఎల్ సీజన్‌లో 9 మ్యాచుల్లో 333 రన్స్ చేశాడు. అయితే రోహిత్ శర్మ కెప్టెన్‌గా రిటైర్మెంట్ అయిన తర్వాత సూర్యకుమార్ ఇప్పటి వరకు ఒక్క టీ20 సిరీస్‌ను కూడా కోల్పోలేదు. ఇక అయ్యర్ గత రెండేళ్ల నుంచి ఒక్క అంతర్జాతీయ టీ20 మ్యాచ్ కూడా ఆడలేదు. 2023 డిసెంబర్‌లో చివరిసారి అతను ఇండియా తరపున ఆడాడు.


## హనీ ట్రాప్ జరగొచ్చు.. ఐపీఎల్ ప్లేయర్లకు బీసీసీఐ హెచ్చరిక



ముంబై: ఐపీఎల్‌క్రికెటర్లకు బీసీసీఐ వార్నింగ్ ఇచ్చింది. 10 ఫ్రాంచైజీలకు అధికారిక సమాచారాన్ని చేరవేసింది. 2026 సీజన్‌లో హనీట్రాప్ జరిగే అవకాశాలు ఉన్నట్లు బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా ఓ లేఖలో అనుమానాలు వ్యక్తం చేశారు. టీ20 లీగ్‌లో పాల్గొంటున్న ఆటగాళ్లు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆయన తన కమ్యూనికేషన్‌లో పేర్కొన్నారు. ప్లేయర్ల హోటల్ రూమ్‌లను ఆకస్మికంగా తనిఖీ చేసే అవకాశాలు ఉన్నట్లు బీసీసీఐ తెలిపింది. ఆటగాళ్లు ఏదైనా ఉల్లంఘనకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని తీవ్రంగా హెచ్చరించారు. ఏడు పేజీలతో కూడిన మార్గదర్శకాల లేఖను అన్ని ఫ్రాంచైజీలకు సైకియా అందజేసినట్లు తెలుస్తోంది.ఆటగాళ్లు, సిబ్బందిపై నిఘా పెట్టేందుకు ఓ టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేశారు. బీసీసీఐ, ఐపీఎల్ ఆపరేషన్స్ టీమ్ సభ్యులు అందులో ఉంటారు. హోటల్ రూమ్స్‌లో ఈ బృందాలు చెకింగ్ చేస్తాయి. అనుమతి లేని వ్యక్తులు ఎవరు ఉన్నా.. సదురు ప్లేయర్‌పై చర్యలు తీసుకుంటామన్నారు. అవసరమైతే ఆటగాళ్లను సస్పెండ్ చేసే అవకాశాలు ఉన్నాయి. అతిథులు ఎవరు వస్తున్నారు, హోటళ్ల వద్ద ఎలాంటి పరిస్థితి ఉందన్న అంశంపై టీమ్ మేనేజర్లు రికార్డులు సమర్పించాల్సి ఉంటుంది.ఐపీఎల్ జట్టు సభ్యుల గదుల్లోకి ఇతరులను అనుమతించబోము అని సైకియా చాలా క్లియర్‌గా ఆ మార్గదర్శకాల్లో చెప్పారు. హోటల్ రూమ్ నుంచి వెళ్లాలనుకునే ఆటగాళ్లు సెక్యూర్టీ లైజియన్ ఆఫీసర్ లేదా టీమ్ ఇంటిగ్రిటీ ఆఫీసర్‌కు ముందుగా చెప్పి వెళ్లాలన్న నిబంధన పెట్టారు. హోటల్ పరిసరాల్లో తిరగాలనుకున్నా.. టీమ్ మేనేజర్ అనుమతి అవసరమని మార్గదర్శకాల్లో వెల్లడించారు.ఐపీఎల్‌కు చెందిన అవినీతి నిరోధక, సెక్యూర్టీ యూనిట్.. ఆటగాళ్ల ప్రవర్తనపై ఆందోళన వ్యక్తం చేసింది. డగౌట్లు, బస్సులు, హోటళ్ల వద్ద ప్లేయర్లు కాకుండా ఆటతో సంబంధం లేని వ్యక్తులు సంచరిస్తున్నట్లు ఏసీఎస్‌యూ తన నివేదికలో పేర్కొన్నది. ఈ నేపథ్యంలోనే ఐపీఎల్ ఆటగాళ్లకు ఆదేశాలు జారీ చేసినట్లు అర్థమవుతోంది. ఏసీఎస్‌యూ దీనిపై నివేదికను బీసీసీఐకి అందజేసినట్లు ఐపీఎల్ ఛైర్మెన్ అరుణ్ దుమాల్ కన్ఫర్మ్ చేశారు.

## కోహ్లీకి షాక్ ఇచ్చిన ప్రిన్స్ యాదవ్.. ఐపీఎల్ 2026లో తొలి డకౌట్!

ఐపీఎల్ 2026లో అద్భుత ఫామ్‌లో దూసుకుపోతున్న స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీకి లక్నో సూపర్ జెయింట్స్ యువ బౌలర్ ప్రిన్స్ యాదవ్ భారీ షాక్ ఇచ్చాడు. ఈ సీజన్ మొత్తం నిలకడ ప్రదర్శనతో అభిమానులను అలరించిన కోహ్లి, తొలిసారి డకౌట్ అయ్యి నిరాశ పరిచాడు. లక్నో ఇకానా స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో కోహ్లి రెండో బంతికే క్లీన్ బౌల్డ్ కావడం మ్యాచ్‌కే హైలైట్‌గా మారింది.214 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు ఆరంభంలోనే పెద్ద షాక్ తగిలింది. వేగంగా స్వింగ్ అవుతున్న బంతితో ప్రిన్స్ యాదవ్ కోహ్లిని పూర్తిగా మోసం చేశాడు. గంటకు 140.4 కిలోమీటర్ల వేగంతో వచ్చిన అవుట్ స్వింగ్ బంతిని అంచనా వేయడంలో కోహ్లి విఫలమయ్యాడు. బంతి బ్యాట్‌ను దాటుకుని నేరుగా ఆఫ్ స్టంప్‌ను ఎగరగొట్టడంతో స్టేడియం ఒక్కసారిగా షాక్‌కు గురైంది.కోహ్లి వికెట్ పడగానే లక్నో అభిమానులు భారీగా సంబరాలు చేసుకోగా, ఆర్‌సీబీ డగౌట్ మాత్రం నిశ్శబ్దంగా మారిపోయింది. కోహ్లిని అవుట్ చేసిన ఆనందంలో ప్రిన్స్ యాదవ్ గాల్లో ఎగిరి మరీ సెలబ్రేట్ చేయడం అభిమానులను ఆకట్టుకుంది. ఈ సీజన్‌లో కోహ్లి ఆడిన అత్యంత పేలవమైన ఇన్నింగ్స్ ఇదే కావడం విశేషం. ఇప్పటి వరకు ఈ సీజన్‌లో ఆయన చేసిన కనిష్ట స్కోర్ 19 పరుగులు. అంతకంటే తక్కువ స్కోర్ ఏ మ్యాచ్‌లోనూ నమోదు కాలేదు. వరుసగా అద్భుత ఇన్నింగ్స్‌లు ఆడుతూ ఆరెంజ్ క్యాప్ రేసులో టాప్ స్థానాల్లో కొనసాగిన కోహ్లి, ఈ మ్యాచ్‌లో విఫలమవడంతో పట్టికలో తొమ్మిదో స్థానానికి పడిపోయాడు.ఈ సీజన్‌లో ఇప్పటివరకు పది ఇన్నింగ్స్‌లు ఆడిన కోహ్లి మొత్తం 379 పరుగులు సాధించాడు. అందులో మూడు అర్ధ సెంచరీలు ఉన్నాయి.గుజరాత్‌పై 44 బంతుల్లో 81 పరుగులు చేసి ఈ సీజన్‌లో తన అత్యధిక వ్యక్తిగత స్కోర్ నమోదు చేశాడు.అయితే లక్నోపై జరిగిన ఈ మ్యాచ్‌లో కోహ్లి త్వరగా అవుటవ్వడంతో ఆర్‌సీబీ పవర్‌ప్లేలో వేగంగా పరుగులు చేయలేకపోయింది. చివరకు నిర్ణీత ఓవర్లలో 203/6 పరుగులకే పరిమితమై ఓటమిపాలైంది.





# పెద్ది ఎడిటింగ్ వర్క్ పూర్తి

## 4న విడుదలకు రంగం సిద్ధం




మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ డైరెక్టర్ బుచ్చి బాబు సాన కాంబినేషన్‌లో వస్తున్న పెద్ది గురించి అదిరిపోయే అప్‌డేట్ వచ్చేసింది. ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న ఈ చిత్ర ఎడిటింగ్ వర్క్ పూర్తయినట్లు చిత్రబృందం తాజాగా ప్రకటించింది. ఈ సినిమా అవుట్‌పుట్ చిత్ర బృందం ఎంతో సంతృప్తిగా ఉన్నట్లు సమాచారం. మరోవైపు ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా జూన్ 4న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. జూన్ 4న విడుదల కానున్నప్పటికీ, అంతకంటే ఒకరోజు ముందే అంటే జూన్ 3న భారీ స్థాయిలో ప్రీమియర్ షోలు ప్లాన్ చేస్తున్నారు. ఈ చిత్రంలో రామ్ చరణ్ సరసన జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా.. శివరాజ్ కుమార్, జగపతి బాబు, బోమన్ ఇరానీ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తుండగా, మైత్రీ మూవీ మేకర్స్ మరియు సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా ఈ సినిమాను నిర్మిస్తున్నాయి. ఓవర్సీస్‌లో మే 7 రాత్రి నుంచి 'పెద్ది' అడ్వాన్స్ బుకింగ్స్ ప్రారంభం కానున్నట్లు నిర్మాణ సంస్థ తెలిపింది. విడుదల తేదీ దగ్గరపడుతుండడంతో టీమ్ ప్రచారం జోరు పెంచింది. తాజాగా సినిమా ఆర్ట్ డైరెక్టర్ అవినాశ్ కొల్లా పాల్గొని, పెద్ది గురించి పలు విశేషాలు పంచుకున్నారు. 'పెద్ది'లో 70-80ల మధ్య విజయనగరం బ్యాక్‌డ్రాప్ ఉంటుందన్నారు. పొలం గట్టుపై కూర్చొని క్రికెట్ చూస్తే ఎలాంటి ఫీలింగ్ కలుగుతుందో.. ఈ సినిమా చూసినా అదే ఫీలింగ్ కలుగుతుందన్నారు. మరోవైపు త్వరలోనే దీని ట్రైలర్ రానున్నట్లు వార్తలు వస్తున్నాయి.



# అగధ టీజర్ విడుదల




కామాక్షి భాస్కర్ల ప్రధానపాత్రలో నటించిన చిత్రం 'అగధ'. ఎమ్మెస్ రాజు దర్శకత్వం వహిస్తున్నారు. తాజాగా ఈ సినిమా టీజర్‌ను విడుదల చేశారు. విశ్వంలో ఎన్నో అతీత శక్తులు దాగున్నాయంటూ ప్రారంభమైన ఈ టీజర్ సినిమాపై ఆసక్తి కలిగిస్తోంది. 'అగధ' ముందు ఎవరి ఆటలు సాగవంటూ చెప్పే డైలాగ్ పాత్ర ప్రాధాన్యతను తెలియచేస్తోంది. ప్రతిక్షణం ప్రేక్షకుడికి ఉత్కంఠ కలిగించాలన్నదే తన ప్రయత్నమని డైరెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. విజువల్ ఎఫెక్ట్స్, గెటప్స్, ఆ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ , భయం గొలిపే లొకేషన్లు, విచిత్రమైన ఎక్స్ప్రెషన్స్ , మధ్య మధ్యలో ఆసక్తి రేకెత్తించే డైలాగ్స్ ఆకట్టుకుంటున్నాయి. 'ఆ వీడియోలో నువ్వు ఏం చూసావమ్మా' అని అడిగితే, ఒక అమ్మాయి భయంతో వణికిపోతూ 'అగ్... అగ్... అగధ' అని చెప్పడంతో 'అగధ' అంటే ఎవరు అనే ఆసక్తి కలుగుతుంది. 'అగధ' వచ్చేసిందమ్మా. 'అగధ' ముందు ఎవ్వరి ఆటలు సాగవు. రా... 'అగధా? రా'అంటూ వినిపించే డైలాగ్స్ తో టీజర్ తాలూకు ఉత్కంఠ పీక్ లెవెల్ కి చేరినట్టుగా అనిపిస్తుంది. త్వరలో ట్రైలర్ ను విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు.




# కార్తీతో మ్యాడ్ డైరెక్టర్ మూవీ



తమిళ స్టార్ హీరో కార్తీ, టాలీవుడ్ యంగ్ డైరెక్టర్ కళ్యాణ్ శంకర్ కాంబినేషన్‌లో ఒక సినిమా రాబోతుందనే విషయం తెలిసిందే. తాజాగా ఈ క్రేజీ ప్రాజెక్ట్ హైదరాబాద్‌లో ఘనంగా ప్రారంభమైనట్లు తెలుస్తుంది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై రూపొందుతున్న ఈ చిత్రం పూజా కార్యక్రమంతో అధికారికంగా పట్టాలెక్కింది. టాలీవుడ్‌లో 'మ్యాడ్' ,'మ్యాడ్ స్క్వేర్' చిత్రాలతో సూపర్ హిట్స్ అందుకున్న దర్శకుడు కళ్యాణ్ శంకర్, ఇప్పుడు హీరో కార్తీతో ఒక భారీ కమర్షియల్ ఎంటర్‌టైనర్‌ను ప్లాన్ చేశారు. ఈ సినిమాలో కార్తీ సరసన మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా నటించబోతుంది. నేడు హైదరాబాద్‌లో జరిగిన ముహూర్తపు వేడుకలో చిత్ర యూనిట్ సభ్యులు మరియు పలువురు సినీ ప్రముఖులు పాల్గొన్నట్లు సమాచారం. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ మరియు ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్నాయి. కార్తీకి తెలుగులో ఉన్న క్రేజ్, కళ్యాణ్ శంకర్ మార్క్ హ్యూమర్ తోడవడంతో ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద సందడి చేయడం ఖాయమని ఫ్యాన్స్ భావిస్తున్నారు. త్వరలోనే ఈ చిత్రం రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది.



# ఓటిటిలోకి తిమ్మరాజుపల్లి టీవీ

హీరో కిరణ్ అబ్బవరం నిర్మించిన చిత్రం 'తిమ్మరాజుపల్లి టీవీ'. సాయితేజ్, వేద జలంధర్ ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సినిమా ఇటీవల విడుదలై అందరికీ బాల్యంలోని జ్ఞాపకాలను గుర్తుచేసింది. ఇప్పుడీ చిత్రం ఓటీటీ ప్రేక్షకుల ముందుకువచ్చేందుకు సిద్ధమైంది. మే 15 నుంచి ఆహా వేదికగా స్ట్రీమింగ్ కానుంది. ఈ విషయాన్ని అధికారికంగా తెలుపుతూ ఆహా పోస్టర్ విడుదల చేసింది. కొత్త నటీనటులను పరిచయం చేస్తూ వి. మునిరాజ్ ఈ సినిమాను తెరకెక్కించారు. టీవీలు అప్పుడప్పుడే ఊళ్లలోకి ప్రవేశిస్తున్న 90వ దశకం. తిమ్మరాజుపల్లి అనే పల్లెటూళ్లో జరిగే కథ ఇది. శివరాత్రి వచ్చిందంటే ఊరి వాళ్లంతా కలిసికట్టుగా చందాలేసుకుని పండగ ఘనంగా జరిపించడం.. ఆ సాయంత్రం అ÷-దదెకి తెచ్చుకున్న టీవీలో కొత్త సినిమాలు చూసి ఆనందించడం పరిపాటి. అలాంటి ఊళ్లోకి తొలిసారి సొంతంగా ఓ టీవీ కొనుక్కుని తెచ్చుకుంటాడు రాజప్ప (ప్రదీప్ కొ÷-టటె). ఆ ఊళ్లో చిల్లర దొంగతనాలు చేస్తూ గడిపేసే సతీష్ (సాయితేజ్) కూడా టీవీ చూడటానికని వచ్చి.. రాజప్ప చెల్లి శారద (వేద జలంధర్)తో ప్రేమాయణం సాగిస్తుంటాడు. ఓసారి ఈ ప్రేమ విషయం రాజప్పకి తెలియడంతో పెద్ద గొడవ జరుగుతుంది. సతీష్‌ని తీవ్రంగా అవమానించడంతో.. 'ఏ టీవీని చూసైతే విర్రవీగుతున్నావో దాన్ని లేకుండా చేస్తాన'ని సవాల్ విసురుతాడు. సరిగ్గా అదేరోజు రాత్రి రాజప్ప ఇంట్లో టీవీ దొంగతనం జరగడంతో ఆ నింద సతీష్‌పై పడుతుంది. మరి ఆ తర్వాత ఏమైంది? అనేది మిగిలిన కథ







Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications**, D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications**, D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal, RNI No. APTEL/2012/46940**, e-mail: **sreechakratelugu@gmail.com.**